మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

రానున్న ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పోరుకు సిద్ధమవుతున్న కాంగ్రెస్‌లో గ్రూప్ తగాదాలు ఆందోళన రేకెత్తిస్తున్నాయి.ఈసారి విజయం ఖాయమని,అందరూ కలిసికట్టుగా పనిచేయాలని హస్తం అగ్రనేతలు చేస్తున్న సూచనలు మాటలుగానే మిగులుతున్నా యి.అభ్యర్థిత్వాలపై ఎవరికి వారు పట్టు కొనసాగిస్తుండగా.అసమ్మతి రాజుకుంటోంది.వనపర్తి నియోజకవర్గంలో ఇరువర్గాల కాంగ్రెస్ నేతల అనుచరులు పరస్పర విమర్శలకు దిగుతుండడం రాజకీయాలను హీటెక్కిస్తున్నాయి. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఎవరికి వారు ఆదిపత్యం కోసం ప్రయత్నిస్తుండడం పార్టీకి నష్టం కలిగిస్తుందనే అభిప్రాయం కార్యకర్తలో నెలకొంది.మాజీ మంత్రి చిన్నా రెడ్డికి టికెట్ ఇవ్వొద్దని పలువురు సీనియర్ నేతలు గాంధీ భవన్‌లో టిపీసిసి చీఫ్ రేవంత్ రెడ్డి,ఇతర ముఖ్య నేతలకు కి వినతి పత్రాలు అందజేయగా,అభిష్టానం నిర్ణయమే ఫైనల్ అంటూ మిన్నకుండిపోవడం పై హస్తం శ్రేణుల్లో గందరగోళం నెలకొంది.

హస్తవ్యస్తం..!

వనపర్తి కాంగ్రెస్ పార్టీలో గ్రూపు తగాదాలు
చిన్నారెడ్డికి టికెట్ ఇవ్వొద్దంటూ
గాంధీభవన్ లో సీనియర్ నేతల వినతి పత్రాలు
గతంలో ఓ సమావేశంలో ఇరువర్గాల కుమ్ములాట
ఈ సారి ఎమ్మెల్యే టికెట్ ఎవరికీ వచ్చునో

టికెట్ ఆశిస్తున్న మాజి మంత్రి చిన్నా రెడ్డి , ఎంపీపీ మేఘా రెడ్డి , శివ సేనా రెడ్డి

వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త: మరోమారు రాజధానికి చిన్నారెడ్డి టికెట్‌పంచాయతీ..వనపర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ వర్గవిబేధాలు రోజురోజుకు తీవ్రమవుతు న్నాయి. చిలికి చిలికి గాలివానలా మారీ.కాంగ్రెస్‌లో టికెట్ పంచాయతీ మరోమారు రాజధానికి చేరింది.మాజీమంత్రి చిన్నారెడ్డి ఒంటెత్తు పోకడలు అవలంబిస్తున్నారని.తన వల్ల కాంగ్రెస్ పార్టీ ఓడిపోవడం ఖాయమని,కొత్తవారికి అవకాశం ఇవ్వాలని ఇదివరకు టిపీసిసి చీఫ్ రేవంత్‌రెడ్డికి పిర్యాదు చేసిన విషయం అందరికీ తెలిసిందే.అయితే మరోమారు చిన్నారెడ్డి హాటావో..కాంగ్రెస్ బచావో...అంటూ వనపర్తి కాంగ్రెస్ సీనియర్‌నేతలు,మాజీ మంత్రి చిన్నారెడ్డిపై తిరుగుబాటు జెండా ఎగర వేశారు.చిన్నారెడ్డికి ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లో టికెట్ ఇవ్వొద్దని,ఆయన స్థానంలో ఎవరికీ ఇచ్చిన అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. ఆదివారం గాంధీ భవన్‌కు వెళ్లిన సీనియర్ నేతలు, కార్యకర్తలు ఎన్నికలకమిటీ సభ్యులకు వినతిపత్రాలు అందజేశారు. చిన్నారెడ్డికి టికెట్ ఇస్తే సహకరించే ప్రసక్తేలేదని తేల్చి చెప్పినట్టు తెలిసింది.కాంగ్రెస్ వర్గపోరుతో పార్టీ మరింత బల హీనం కావడం అధికార బిఆర్ఎస్ ఎపార్టీకి కలిసోచ్చే విషయమని పలువురు చర్చించుకుంటున్నారు.

సొంత పార్టీలోనే విమర్శలు

సుమారు నాలుగు దశాబ్దాల పాటు కాంగ్రెస్ పార్టీకి విధేయుడిగా,వైఎస్ఆర్ మంత్రి వర్గంలో అత్యంత కీలతమైన గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా,అలిండియా కాంగ్రెస్ కార్యదర్శిగా పని చేసిన చిన్నారెడ్డి పై సొంత పార్టీ నేతలే విమర్శలు గుప్పించడం ఏమిటనే వాదన జిల్లా కేంద్రంలో వినిపిస్తుందని.తనకు నచ్చిన వర్గాన్ని చేరదిస్తూ.పార్టీకోసం కష్టపడిన వారిని పట్టించుకోవడం లేదన్న అసంతృప్తి గళం వినిపిస్తున్నట్లు చర్చించుకుంటున్నారు.అయితే గత కొన్ని రోజుల క్రితం జిల్లా కేంద్రంలో నిర్వహించిన కాంగ్రెస్ నియోజకర్గ సమీక్షా సమావేశంలో కేంద్ర కమిటీ పరిశీలకుల ముందే చిన్నారెడ్డి అనుచరులు, రాష్ట్ర యూత్ నాయకులు శివ సేనా రెడ్డి నాయకుల మధ్య తోపులాట చోటు చేసుకుంది.బాహా బాహికి దిగిన ఇరువర్గాల నినాదాలతో హోరేతించారు.వారిని మల్లురవి సముదాయించి సమావేశం వాయిదా వేశారు. దీంతో నేతల మధ్య విభేదాలు మరోసారి బహిర్గతమయ్యాయి.ఇరు వర్గాల మాటలు తూటాలు,కుమ్ములాటలతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొంటున్నాయి.

ఈ సారి కాంగ్రెస్‌లో టికెట్ ఎవరికీ..

కాంగ్రెస్లో సీనియర్ నాయకుడిగా,40 ఏళ్ల పాటు ఏలిన చిన్నారెడ్డికి ఈ సారి ఎమ్మెల్యే టికెట్ సవాల్ గా మూరింది.చిన్నారెడ్డికి పోటీగా, రాష్ట్ర యూత్ నాయకులు శివ సేనా రెడ్డి, పెద్ద మందడి ఎంపీపీ మేఘా రెడ్డి టికెట్ ఆశించడంతో రాజకీయాల్లో ఉత్కంట చోటు చేసుకుంది. గత ఎన్నికల్లో చిన్నా రెడ్డి ఇవే చివరి ఎన్నికలు,మరొమారు తమను గెలిపించాలని ప్రజల తీర్పుకు వెళ్లారు.పార్టీ టికెట్ తనకే వస్తుందని చెబుతున్నారు.అలాగే రాష్ట్ర యువజన నాయకులు శివ సేనా రెడ్డి కూడా వనపర్తి ఎమ్మెల్యే టికెట్ తనకే వస్తుందని ఆశభావం వ్యక్తం చేస్తున్నారు.కాంగ్రెస్ పార్టీలో టికెట్ కోసం నడుస్తున్న వర్గ పోరు రాజదానికి మరొమారు చేరడంతో జిల్లా అంతటా హాట్ టాపిక్ గా మారింది.అయితే వనపర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే వస్తుందోనని అందరూ చర్చించుకుంటున్నారు.

చిట్టెం హటావో.. మక్తల్ బచావో..!

మక్తల్ బిఆర్ఎస్ టికెట్ చిట్టెం రామ్మోహన్‌రెడ్డికి ఇవ్వద్దు
స్థానిక ఎమ్మెల్యే హయాంలో మక్తల్ అభివృద్ధి శూన్యం
ఎమ్మెల్యే నిధులతో ఏప ప్రాంతాలలో అభివృద్ధి చేశారో శ్వేతపత్రం విడుదల చేయాలి
ఎమ్మెల్యే హయాంలో ఇసుక, ఒండ్రుమట్టి విచ్చలవిడిగా తరలింపు
సీఎం కెసిఆర్ హయాంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు తప్ప ఎమ్మెల్యే అభివృద్ధి శూన్యం

మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు

మక్తల్,సెప్టెంబరు04 ప్రభాతవార్త: అసెంబ్లీ ఎన్నికలలో మక్తల్ బిఆర్ఎస్ టికెట్ స్థానిక ఎమ్మెల్యేకు ఇవ్వద్దంటూ సమావేశం ఏర్పాటు చేసుకొని మక్తల్ నియోజకవర్గం లోని మక్తల్ బిఆర్ఎస్ నేత విజెఆర్ ఫౌండేషన్ అధినేత వర్కటం జగన్నాథ్‌రెడ్డి, బికెఆర్ ఫౌండేషన్ అధినేత బాలకృష్ణరెడ్డి, కార్పోరేషన్ ఛైర్మన్ దేవరి మల్లప్ప, మాజీ జడ్పీటిసి లక్ష్మారెడ్డిల ఆధ్వర్యంలో షాద్‌నగర్ సమీపంలోని ఓ ఫామ్ హౌస్‌లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మక్తల్ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున తన అనుచరులతో ఎన్నో అక్రమాలు ఎమ్మెల్యే చేశారని మరీ ముఖ్యంగా భారతీయ రాష్ట్రసమితి పార్టీకి చెడ్డపేరు తీసుకువస్తున్నారని అక్రమంగా ఒండ్రుమట్టిని ఇసుకను మొరంను అమ్ముకొని అక్రమంగా డబ్బులు సంపాదించడమే ధ్యేయంగా మక్తల్ ఎమ్మెల్యే పూనుకున్నారని అలాంటి ఎమ్మెల్యేకు తిరిగి టిఆర్ఎస్ టికెట్ కేటాయించడం సరైన పద్ధతి కాదని ప్రభుత్వం మరొకసారి ఆలోచించాలని అన్నారు. ఈ నియోజకవర్గంలో అక్రమాలకు పాల్పడుతూ అవినీతికి పాల్పడుతూ పోలీసుల సహాయంతో దౌర్జన్యాలు చేస్తున్న చిట్టెం రామ్మోహన్‌రెడ్డి హటావో మక్తల్కు బచావో అనే నినాదంతో పెద్ద ఎత్తున గ్రామాలలో తిరిగి ఆయనను ఓడించడమే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. టిఆర్ఎస్ పార్టీ టికెట్ కేటాయించకుండా వేరొకరికి కేటాయించినట్లయితే టిఆర్ఎస్ పార్టీకి అండగా మద్దతుగా ఉండి ప్రభుత్వాన్ని గెలిపించడం కోసం పని చేస్తామన్నారు.ముఖ్యంగా అభివృద్ధి కుంటుపడిందని కనీసం బస్టాండ్‌ను మార్చలేని దుస్థితిలో డివైడర్లపై రోడ్డు విస్తీర్ణంలో ఎంత అవినీతి జరిగిందో పేదల భూములను కూడా తన అనుచర గణంతో కబ్జా చేయిస్తున్నారని టిఆర్ఎస్ పార్టీ ఆలోచించి టికెట్లు కేటాయించాలన్నారు. త్వరలోనే మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో పెద్ద ఎత్తున బహిరంగ సభను ఏర్పాటు చేసి ఆయన అవినీతి మొత్తం బయటపెడతామని వారన్నారు. త్వరలోనే రాష్ట్ర మంత్రులు కెటిఆర్, హరీష్‌రావులు అవసరమైతే సీఎంను కూడా కలిసి ఆయన బండారాన్ని మొత్త బయట పెడతామని అన్నారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ మాజీ వైస్ ఛైర్మన్ గోపాల్‌రెడ్డి, మాజీమార్కెట్ ఛైర్మన్ రవికుమార్ యాదవ్, మాజీ సింగిల్ విండో ఛైర్మన్ లక్ష్మికాంత్‌రెడ్డి, మాజీ ఎంపిపి గడ్డంపల్లి హనుమంతు, మాజీ సర్పంచ్ సూర్యనారాయణగుప్త, ఎంపిటిసిలు, 20 మంది సర్పంచ్‌లు, మాజీ వైస్ ఎంపిపిలు, ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, 120 మంది ముఖ్య నాయకుల సమక్షంలో తీర్మాణించారు.

గద్వాల ఎమ్మెల్యేగా డీకే అరుణ..

- కేంద్రం ఎన్నికల సంఘం గజిట్ విడుదల
- బండ్ల కృష్ణమోహన్ రెడ్డికి రూ.2.50లక్షల జరిమానా

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త : బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ గద్వాల ఎమ్మెల్యేగా ఎన్నికైనట్లు గెజిట్ ప్రచురించాలని కేంద్ర ఎన్నికల సంఘం తెలంగాణ ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. ఈమేరకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి కేంద్ర ఎన్నికలసంఘం లేఖ రాసింది. తెలంగాణ సీఈవో రాసిన లేఖతో హైకోర్టు తీర్పును జతచేస్తూ తెలంగాణ సీఈవోకు కేంద్ర ఎన్నికల సంఘం సెక్రెటంరీ లేఖ రాశారు. గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డిని ఎమ్మెల్యేగా అనర్హుడిగా ప్రకటిస్తూ తెలంగాణ హైకోర్టు గత నెల24న తీర్పును వెలువరించింది. తప్పుడు అఫిడవిట్ సమర్పించారని ఆయనపై వేటు వేసింది. ఆయన ఎన్నిక చెల్లదంటూ సంచలన తీర్పు ఇచ్చింది. ఈక్రమంలో తీర్పు వచ్చిన చీఫ్ ఎలక్టోరల్ అధికారి వికాస్ రాజ్‌ను డీకే అరుణ కలిసి తనను ఎమ్మెల్యేగా ప్రకటించాలని కోరుతూ హైకోర్టు ఉత్తర్వులను అందజేసింది. కేంద్ర ఎన్నికల సంఘం కూడా నోటిఫికేషన్ జారీ చేసింది. అయితే గత ఎన్నికల్లో బండ్ల కృష్ణమోహన్‌రెడ్డికి 100057 ఓట్లు రాగా డీకే అరుణకు 71612 ఓట్లు వచ్చాయి. ఈమేరకు రెండోస్థానంలో నిలిచిన డీకే అరుణను కోర్టు ఎమ్మెల్యేగా ప్రకటించింది. ఇదిలా ఉంటే గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి నామినేషన్ సందర్భంగా తప్పుడు వివరాలతో అఫిడవిట్ దాఖలు చేసినందుకు శిక్షగా రూ.2.50లక్షల జరిమానా విధించింది. పిటిషన్ వేసిన డీకే అరుణకు ఖర్చులకింద రూ.50వేలు చెల్లించాలని ఆదేశించింది.

ప్రజాసమస్యల సత్వర పరిష్కారానికే ప్రజావాణి..

నారాయణపేటజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్

నారాయణపేట ప్రతినిధి, సెప్టెంబరు 04 ప్రభాతవార్త : కలెక్టరేట్‌లో కార్యాలయంలో ప్రజావాణి హాల్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తులను కలెక్టర్ కోయ శ్రీహర్ష స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎంతో దూరం నుండి వ్యయ ప్రయాసాలకోర్చి సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణికి వస్తున్న ప్రతి ఒక్కరి దరఖాస్తుపై సంబంధిత శాఖల అధికారులు సత్వరం చర్యలు తీసుకోవాలని అన్నారు. దరఖాస్తు లతో వచ్చే ఆర్జీదారుల ద్వారా వారి సమస్యను గురించి తెలుసుకుంటూ తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమానికి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి:కలెక్టర్ వల్లూరు క్రాంతి

ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్

గద్వాల ప్రతినిధి, సెప్టెంబరు 04 ప్రభాతవార్త : ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులు వెంటనే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని గద్వాల జిల్లాకలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించారు. సోమవారం నూతన ఐడిఓసి సమావేశం హాలులో ఏర్పాటు చేసిన ప్రజావాణి సందర్భంగా వివిధ సమస్యలపై వచ్చిన ప్రజా ఫిర్యాదులను స్వీకరించారు. ధరణి సమస్యలపై, వికలాంగులు, వితంతువులు, వృద్ధాప్య పింఛన్లపై మొత్తం 76 ఫిర్యాదులు అందాయని, ధరణికి సంబంధించినవి 69, పెన్షన్ 5 దరఖాస్తులు, వివిధ సమస్యలపై 2 వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు అందజేసి వెంటనే పరిష్కారమయ్యేలా చూడాలని అధికారులకు తెలిపారు. ప్రజా ఫిర్యాదులను సంబంధిత మండలాల తహసిల్దార్లు పెండింగ్ ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌లు అపూర్వ చౌహాన్, చీర్ల శ్రీనివాస్, ఆర్డీఓ చంద్రకళ, సుబ్రహ్మణ్యం, తహసిల్దార్ సుభాష్, ఏఓ బద్రప్ప, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి:కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 04 ప్రభాతవార్త: ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించిన వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం నాగర్‌కర్నూల్ ఐడీఓసీ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ సీతారామారావుతో కలిసి ఆయన జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదీదారుల నుంచి 101వినతులు స్వీకరించారు. అందులో 78 ధరఖాస్తులు ధరణివి కాగా, 23 ధరఖాస్తులు వివిధశాఖలకు చెందిన ధరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ధరణిలో వచ్చిన 50 ధరఖాస్తులను అప్పటికప్పుడే కలెక్టర్ ఆన్ లైన్ ద్వారా పరిష్కరించి సీసీఎల్ఎ ఆమో దానికి పంపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన వాటికి అత్యంత ప్రాధాన్యతనిచ్చి సమస్యలు పరిష్కరించి సంబంధిత వెబ్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేయాలని సూచించారు. తమ పరిధిలో లేని వాటపై ఫిర్యాదీదారులకు తగు మార్గనిర్దేశం చేయా లన్నారు. తహసీల్దార్లు ధరణి పెండింగ్ ఫిర్యాదులను పరిష్కరించేలా ప్రత్యేక చొరవ చూపాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సీతారా మారావు, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ నర్సింగ్‌రావు, ఈడీఎం నరేష్, పీఎస్ ఖాజామైనుద్దిన్, డీటీ బాల్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆర్థిక అభివృద్ధే లక్ష్యం..!

బడుగు బలహీన వర్గాలకు నిరంతరంగా ఆర్థిక సాయం పంపిణీ ప్రక్రియ..
300ల మందికి లక్ష సాయం పంపిణీ చేసిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్

రూ.లక్ష ఆర్థికసాయం అందుకున్న లబ్ధిదారులతో మంత్రి

మిని ట్యాంక్‌బండ్‌ను పరిశీలిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్బ్యూరో, సెప్టెంబరు04 ప్రభాతవార్త: వెనుకబడిన తరగతులలోని అత్యంత పేదవారికి అందిస్తున్న ఆర్థిక సహాయ కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. బిసి కులాలలోని వెనకబడ్డ వారికి అందజేస్తున్న ఆర్థిక సహాయం పంపిణీ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన మహబూబ్‌నగర్ శిల్పారామంలో రెండవ విడత కార్యక్రమం కింద 300ల మంది లబ్దిదారులకు లక్ష రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పేద, బడుగు బలహీన వర్గాల వారికి ఆర్థిక సహాయం అందించాలన్న సదుద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు బిసిలకు ఆర్థిక సహాయం అందించే కార్యక్రమాన్ని తీసుకువచ్చారని తెలిపారు. ఆసరా పెన్షన్, విద్యార్థులకు సన్నబియ్యం, గురుకులాల ఏర్పాటు, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, రైతుబంధు కుల వృత్తులకు ప్రోత్సాహ వంటివి ఇస్తున్నట్లు చెప్పారు. సమాజంలోని అన్ని వర్గాల వారు బాగుపడాలన్న ఉద్దేశంతో అత్యంత వెనుకబడిన వారికి వీటిని అందజేయడం జరుగుతున్నదని, కుల వృత్తులలోని పేదవారికి లక్ష రూపాయలతో కుటుంబాలను పోషించుకునేందుకు అవకాశం కల్పించామని తెలిపారు. దశల వారిగా అందరికి ఈ పథకాన్ని అమలు చేస్తామని, అంతేకాక బిసిలతో పాటు,అగ్రవర్ణాలలోని పేదలకు ఈ పథకం అందజేస్తామని తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లాను ఎవరు ఊహించని రీతిలో అభివృద్ధి చేస్తామని మంత్రి తెలిపారు.ఆదివారం నిర్వహించిన పాలమూరు, రంగారెడ్డి ఎత్తిపోతల పథకం డ్రై రన్ విజయవంతమైందని, త్వరలోనే సాగునీటిని తీసుకువచ్చి నియోజకవర్గంలోని చెరువులను నీటితో నింపుతామని తెలిపారు. అలాగే మన్యంకొండ, అబ్దుల్ ఖాదర్ దర్గా, శిలువ గట్ట వంటి మతపరమైన కట్టడాలను అభివృద్ధి చేశామని తెలిపారు. ఎవరైనా జబ్బు చేస్తే అధైర్యపడకుండా తమ దృష్టికి తెస్తే ప్రభుత్వ ఆసుపత్రిల ద్వారా అత్యంత ఖరీదైన వైద్యాన్ని ఉచితంగా అందించే ఏర్పాటు చేస్తామన్నారు. జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వెనుకబడిన తరగతుల కులాల ఆర్థిక సహాయ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఈ కార్యక్రమం నెలనెలా కొనసాగుతుందని తెలిపారు. కాగా ఈ పథకం కింద జిల్లా వ్యాప్తంగా 900లమంది లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేయగా, మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో మొదటి విడతన 300ల రెండవ విడతన 300ల చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు రాజేశ్వర్‌గౌడ్, మున్సిపల్ ఛైర్మన్ కెసి నర్సింహులు, వైస్ ఛైర్మన్ గణేష్, ఎంపిపి సుధాశ్రీ, కౌన్సిలర్లు, ఇతర ప్రజా ప్రతినిధులు, జిల్లా బిసి సంక్షేమ అధికారి ఇందిర కార్యక్రమానికి హాజరయ్యారు.

ట్యాంక్ బండ్ నిండింది.. మనసు మురిసింది..

ఒకప్పుడు మురికి కూపంగా ఉన్న ట్యాంక్‌బండ్ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ కృషితో నేడు స్వచ్ఛమైన వర్షపు నీటితో నేడు కళకళలాడుతోంది. మనం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల ఫలాలు మన కళ్ళముందే కనిపిస్తుంటే ఆ సంతోషమే వేరు అలాంటి అనుభూతినే సోమవారం మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఫీల్ అయ్యారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ట్యాంక్‌బండ్‌కు పెద్ద ఎత్తున వరద వచ్చి చేరుతోంది. ట్యాంక్‌బండ్ మరమ్మతుల తర్వాత డ్రైనేజ్ నీళ్ళు రాకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకున్నారు. ప్రస్తుతం వర్షపు నీరు వచ్చి చేరడంతో ట్యాంక్ బండ్ కళకళలాడుతోంది. సోమవారం బిసి బంద్ చెక్కుల పంపిణీ కోసం శిల్పారామం వస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్ జోరుగా వర్షం కురుస్తున్నా వాన నీటితో కళకళలాడుతున్న ట్యాంక్ బండ్ వద్ద కాసేపు ఆగి వరద పరిస్థితిని పరిశీలించారు. వర్షపు నీటితో చెరువు నిండడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తోందని త్వరలోనే చెరువు పూర్తిగా నిండుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ట్యాంక్‌బండ్ పూర్తిగా నిండిన వెంటనే సెయిలింగ్ పోటీలను నిర్వహిస్తామని మంత్రి తెలిపారు. వాటర్ స్పోర్ట్స్ ద్వారా మహబూబ్‌నగర్‌లో జాతీయస్థాయి క్రీడలను నిర్వహించేందుకు కృషి చేస్తామన్నారు.

ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి: జిల్లా కలెక్టర్

ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త : ప్రజావాణి ఫిర్యాదులపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ జి రవినాయ్ ఆదేశించారు. సోమవారం ప్రజా ఫిర్యాదుల పై నూతన కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో కలెక్టర్ జి రవి నాయక్ ఫిర్యాదులు స్వీకరించారు. జిల్లా,మండలంస్థాయిలో ప్రజలు సమర్పించే ఫిర్యాదులకు సాధ్యమైనంత త్వరగా పరిష్కారం ఇవ్వాలని,ఏదైనా సమస్య పైస్థాయిలో పరిష్కారం అయ్యేలా ఉంటే వెంటనే పంపించాలని తెలిపారు. గృహలక్ష్మి దరఖాస్తులను పరిశీలించి అర్హత ఉన్నవి అప్‌లోడ్ చేయాలని సూచించారు. తాసిల్దార్లు ఓటరు జాబితాపై వచ్చిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి పరిష్కరించాలని చెప్పారు. కార్య క్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్ మోహనరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జ్యోతి, డీఆర్‌వో కేవీవీ రవికుమార్,ఆర్డీవో అనిల్‌కుమార్,జెడ్పీ సీఈవో జ్యోతి పాల్గొన్నారు.

ప్రజావాణి సమస్యలు తక్షణమే పరిష్కరించాలి..

ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్

వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్4 ప్రభాతవార్త: ప్రజావాణికి ప్రజలుఇచ్చే ఫిర్యాదులను సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరేట్ లోని ప్రజావాణి హాల్లో అదనపు కలెక్టర్ యస్.తిరుపతి రావుతో ఆయన కలిసి ఫిర్యాదులు స్వీకరించారు. మొత్తం 40 ఫిర్యాదులు వచ్చాయి. అందులో చాలా వాటికి కలెక్టర్ సంబంధిత జిల్లా అధికారులు వెబ్‌ఎక్స్ ద్వారా తాసిల్దార్‌లతో మాట్లాడి తక్షణమే పరిష్కరించారు. ప్రజలు జిల్లాయంత్రాంగంపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ యస్.తిరుపతిరావు, ఆర్డీవో పద్మావతి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మెగా డీఎస్సీ తక్షణమే ప్రకటించాలి...

-కాంగ్రెస్ పార్టీ నాయకులు కూచకుళ్ల రాజేష్‌రెడ్డి

నిరసన దీక్షలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కూచకుళ్ల రాజేష్‌రెడ్డి

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 04 ప్రభాతవార్త: 25వేలతో మెగా డీఎస్సీని తక్షణమే ప్రకటించి నిరుద్యోగులను ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కూచకుళ్ల రాజేష్‌రెడ్డి తెలిపారు. ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో మెగా డీఎస్సీ కోసం జిల్లా కేంద్రంలోని పాత కలెక్టర కార్యాలయం వద్ద చేస్తున్న నిరసన దీక్షకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కూచకుళ్ల రాజేష్‌రెడ్డి సంఘీభావం తెలిపి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఖాళీలను చూపించకుండా కేవలం 5వేలతో డీఎస్సీ ప్రకటించడం బాధకరమని, రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతోందన్నారు. మెగా డీఎస్సీలో ప్రమోషన్లు, ఖాళీలను చూపించాలని, ఆర్ట్ మరియు క్రాఫ్ట్ ఖాళీలను కూడా వెంటనే ప్రకటించాలన్నారు. ప్రభుత్వ వైద్య వ్యవస్థ లను ప్రైవేటుకు ధీటుగా బలోపేతం చేయాలన్నారు. స్టూడెంట్ రేషియో కాకుండా సబ్జెక్టుల రేషియో ప్రకారం ఖాళీలను భర్తి చేయాలని డిమాండ్ చేశారు. నిరసన చేస్తున్న ఎన్ఎస్‌యూఐ నాయకులకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు.కార్యక్రమంలో మైనార్టీ జిల్లాఅధ్యక్షులు హబీబ్, ఐన్‌టీయూసీ జిల్లాఅధ్యక్షులు తైలిశ్రీనివాస్,ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు అన్వేష్‌గౌడ్,కృష్ణారెడ్డి,శ్రీనివాస్‌రెడ్డి,యూత్‌కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు హరీష్‌గౌడ్,నాయకులు తిరుపతిగౌడ్,సంతోష్‌నాయక్, బాల్‌రాజు,వేణు,రామకృష్ణ,మణిదీప్,మోహన్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

దేశానికి దిశా నిర్దేశం చేసే సత్తా ఉన్న నాయకుడ

సీఎం సహాయ నిధి పేదల పాలిట వరం...

-ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త: పేద ప్రజలు అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం అధునాతనమైన వసతులతో కూడిన కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజల పాలిటవరమని మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కల్వకుర్తి పట్టణానికి చెందిన నాగమణికి మంజూరైన రూ.1లక్ష చెక్కును జీఎస్ఆర్ కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకులు బృంగి ఆనంద్‌కుమార్‌తో కలిసి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరప్రధాయినిగా నిలుస్తోందన్నారు. ప్రమాదాల్లో గాయపడ్డవారు, అనారోగ్యాలతో బాధపడుతున్న వారు కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకొని ఆర్థిక సహాయం కోసం సీఎం రిలీఫ్ ఫండ్‌కు ధరఖాస్తు చేసుకునే అవకాశాన్ని సీఎం కల్పించారన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ వల్ల ఎంతో మంది నిరుపేదలు లబ్ధి పొందారని, నిరుపేదలు ఎంతో ధైర్యంగా కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకొని ప్రాణాలతో జీవిస్తున్నారని ఆయన తెలిపారు. అనంతరం భీంరెడ్డి నూతన గృహ ప్రవేశ వేడుకల్లో, బోనాల పండుగ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ షాన్‌వాజ్‌ఖాన్, మాజీ సర్పంచ్ గుమ్మకొండ రాములు, బీఆర్ఎస్ నాయకులు చిన్న రాంరెడ్డి, హన్మనాయక్, సంజీవ్‌కుమార్‌యాదవ్, సతీష్, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

కమలం గూటికి బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు...

-ఆచారి సమక్షంలో పలువురి చేరికలు

కల్వకుర్తి, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త: భారత ప్రధాని నరేంద్రమోడీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల అమలు, దేశ రక్షణ, ప్రపంచంలోనే భారతదేశాన్ని అగ్రగామీగా నిలబెడుతున్న పనులను చూసి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నాయకులు కమలం గూటికి చేరుతున్నారని మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి పేర్కొన్నారు. సోమవారం చారకొండ మండల పరిధిలోని చంద్రాయన్ పల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు ఆచారి సమక్షంలో కల్వకుర్తి పట్టణంలోని దీన్‌దయాల్ భవన్‌లో చేరారు. ఆచారి బీజేపీ పార్టీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కల్వకుర్తి కోటపై బీజేపీ జెండాను ఎగురవేసేందుకు కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలు సిద్ధంగా ఉండాలని, ఈ సారి ఖచ్చితంగా అవకాశాన్ని కల్పించి ఈ ప్రాంత ప్రజల కష్టాలను కడతేర్చుకునేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్నో నిధులను కల్వకుర్తి ప్రాంతానికి రహదారుల నిర్మాణంతో పాటు సంక్షేమ పథకాల అమలును ప్రతి పౌరుడికి అందే విధంగా చూస్తుందని ఆయన పేర్కొన్నారు.

ముడా డైరెక్టర్‌కు పితృవియోగం..

- మీనిగ శివకుమార్ పార్థివదేహానికి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి నివాళి

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త : మహబూబ్‌నగర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ(ముడా) డైరెక్టర్, ఉద్యమ నాయకుడు శ్రీకాంత్ తండ్రి శివకుమార్ సోమవారం ఉదయం అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, స్థానిక బీఆర్ఎస్ నేతలు, ప్రజాప్రతినిధులతో కలిసి జడ్చర్లకు చేరుకొని శివకుమార్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన ఆత్మకు శాంతిచేకూరాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా మరణవార్తపై శ్రీకాంత్‌ను ఆరా తీశారు. అధైర్య పడొద్దని అండగా ఉంటానని భరోసానిచ్చారు. ఎమ్మెల్యే వెంట నాయకులు సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రణీల్‌చందర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పిట్టలమురళి, నాయకులు ఇమ్ము, నాగిరెడ్డి, శంకర్‌నాయక్ తదితరులు ఉన్నారు.

నిత్యావసర ధరలకు అడ్డు,అదుపు లేదు..

- సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిరసన

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసిస్తూ అధిక ధరలు నిరుద్యోగం ఉపాధి కుదింపునకు వ్యతిరేఖంగా స్థానిక జడ్చర్లలోని బీఆర్ అంబేద్కర్ చౌరస్తాలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి ఏ రాములు మాట్లాడుతూ దేశంలో రోజు రోజుకు నిత్యావసర సరుకుల ధరలు, అడ్డుఅదుపు లేకుండా పెరుగుతున్నాయని, 2014లో ధరలు పరిశీలిస్తే 50శాతం నుంచి 200శాతం వరకు సరుకుల ధరలు పెరిగాయి, కూరగాయలు, పప్పుల ధరలు ఒక్క నెలలోనే 37-45శాతం వరకు పెరిగాయని ఆరోపించారు. ధరలు అదుపు చేయాల్సిందిపోయి కేంద్రం పెట్టుబడిదారులకు కొమ్ము కాస్తుందని పేర్కొన్నారు. దీనికి తోడు మోడి అంబాని, ఆదానీకి పేద ప్రజల సొమ్ము అంతా దారదత్తం చేస్తున్నారని చెప్పారు. అభివృద్ధి సూచికలో చూస్తే 121 దేశాల్లో మన దేశం 107వ స్థానంలో ఉందన్నారు. 2016 నుంచి మన దేశ ర్యాంక్ పడిపోతుందని, నేటికీ మన దేశంలో 19శాతం గ్రామాల్లో మరుగుదొడ్డి సౌకర్యం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి జగన్, సత్తయ్య, పరుశరాం, నాగరాజు, సాయిలు, బాలచెన్నయ్య పాల్గొన్నారు.

భారత్ జోడో యాత్రకు ఏడాది..

- ఈనెల7న మహబూబ్‌నగర్‌లో పాదయాత్ర - డీసీసీ అధ్యక్షుడు జి మధుసూదన్‌రెడ్డి

మహబూబ్‌నగర్‌బ్యూరో, సెప్టెంబర్4, ప్రభాతవార్త: కాంగ్రెస్ యువనేత రాహుల్ గాంధీ కాశీ నుంచి కన్యకుమారి వరకు చేపట్టిన భారత్ జోడోయాత్ర ఈనెల 7వరకు ఏడాది పూర్తికానున్న సందర్భంగా మహబూబ్‌నగర్‌జిల్లా కేంద్రంలో పాదయాత్ర నిర్వహించనున్నట్లు కాంగ్రెస్‌పార్టీ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు జి మధుసూదన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఈ నెల 7ను పురస్కరించుకొని దేశవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనూ కాంగ్రెస్‌పార్టీ భారత్‌జోడో పాదయాత్ర నిర్వహిస్తుందని,అందులో భాగంగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, ఏఐ సీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాలరావు, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు మహబూబ్‌నగర్‌జిల్లా కేంద్రంలో సాయంత్రం 5గంటల నుంచి 6వరకు భారత్‌జోడో పాదయాత్ర నిర్వహించి అనంతరం జిల్లా కార్యాలయంలో సమ్మేళన్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కావునా ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ ముఖ్య నాయకులు, మండలాల అధ్యక్షులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, సేవాదళ్, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

బీఆర్ఎస్ పార్టీలో చేరికలు:ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 04 ప్రభాతవార్త: తిమ్మాజిపేట మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్,బీజేపీపార్టీల కార్యకర్తలు సోమవారం ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి బీఆర్ఎస్‌పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు అవలంభిస్తున్న ధోరణి నచ్చకనే బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు తెలిపారు. రైతుల సంక్షేమం పట్టని కాంగ్రెస్ పార్టీలో మేము ఉండమని ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న సంక్షేమానికి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నామన్నారు. పార్టీలో చేరిన వారు దొమ్మరి శ్రీకాంత్, అభిషేక్, శ్రీకాంత్, శివకుమార్, గురుప్రసాద్, సత్యం, శివరాజ్, డి.శివకుమార్, ప్రవీణ్, హేమంత్,ఆర్యన్ అరవింద్, సంతోష్, నరేష్, పక్కి రాజు, బండి నర్సింహ్మ, కావాలి రాజు, సాయి బాబు,బంగారి శ్రీశైలం,గువ్వల రాజు, మేకల విజయ్, సకాలి రమేస్, శ్రీకాంత్, మహేష్, రవీందర్,చింతకాయల నరేష్, శ్రావణ్, రాము, పకీర, ప్రవీణ్, రఘులతో పాటు పలువురు పార్టీలో చేరారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

పెబ్బేరు,సెప్టెంబర్ 04,ప్రభాతవార్త : అంబేద్కర్ నగర్ కాలనీకి చెందిన అంజి ఉరి వేసుకుని చనిపోవడంతో సోమవారం పెయింటింగ్ యూనియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి పరామర్శించి రూ.15 వేల రూపాయలను ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు శాంతన్న,విజయ్,అధ్యక్షుడు శేఖర్,ఉపాధ్యక్షుడు మహిమూద్,ప్రధాన కార్యదర్శి నారాయణ రాజు,రాము,చంటి,రాజు,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మహిమానిత్వం శ్రీ గెల్వలాంబ మాత..!

- కోరిన కోర్కెలు తీర్చే కరుణరూపిని అమ్మవారు..- టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ మోపతయ్య

ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ మోపతయ్య

వంగూరు, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త: మహిళలు గల అమ్మవారు శ్రీ గెల్వలాంబ మాత. కోరిన వచ్చిన భక్తులకు కొంగు బంగారమై కోరిన కోర్కెలను తీర్చే కరుణ రూపిణి శ్రీ గెల్వలాంబ మాత అని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ మోపతయ్య కొనియాడారు. వంగూరు మండల కేంద్రంలోని శ్రీ గెల్వలాంబ మాత బ్రహ్మోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. సోమవారం టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ మోపతయ్య ముఖ్య అతిథిగా హాజరై శ్రీ గెల్వలాంబ మాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. హాజరైన ప్రముఖులకు ఆలయ చైర్మన్ అందుగుల వెంకటస్వామితో పాటు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి పూలమాల, శాలువాతో సన్మానించారు. అంతకు ముందు మోపతయ్య మాట్లాడుతూ వంగూరు మండల ప్రజలు శ్రీ గెల్వలాంబ మాత అమ్మవారిని ఆరాధ్య దైవంగా కొలిచి నిష్ఠ నియమాలతో, భక్తి శ్రద్ధలతో అమ్మవారికి దూప, దీప నైవేద్యాలు, బోనం కుండలు, గండ దీపాలను సమర్పించి తమ ఇంటిల్లిపాదిని సుఖ సంతోషాలతో చూడాలంటూ అమ్మవారిని వేడుకుంటారని, కరూణరూపిని గెల్వలాంబ మాత భక్తులు కోరిన కోర్కెలను తీర్చి వారికి అండగా నిలిచి గెలిపించే గెల్వలాంబ మాతగా కొనియాడబడుతుందని ఆయన పేర్కొన్నారు. గెల్వలాంబ మాతను భక్తులు కోరిన కోర్కెలను తీర్చి వారికి అండగా నిలువడంతో ప్రతి సంవత్సరం అమ్మవారి ఉత్సవాలు అంగరంగా వైభవంగా నిర్వహించి తమ కోర్కెలను తీర్చుకుంటారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ కరుణ మహమ్మారి నుంచి మానవాళిని కాపాడి ప్రజలకు అండగా నిలువాలని, ఈ ప్రాంత ప్రజలను సల్లంగా చూసేందుకు సకాలంలో వర్షాలు కురిపించి రైతులు పండించిన పాడి పంటలు అభివృద్ధి చెందే విధంగా చూడాలని మోపతయ్య గెల్వలాంబ మాతను కోరారు. కార్యక్రమంలో నాయకులు కాశన్న, శ్రీను, ఉపాధ్యక్షులు డిండి బాలస్వామి తదితరులు ఉన్నారు.

వంగూరు గెల్వలాంబ మాతను దర్శించుకున్న ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ

వంగూరు మండల కేంద్రంలో వెలిసిన శ్రీశ్రీశ్రీ గెల్వలాంబ మాత బ్రహ్మోత్సవాలు సోమవారంప్రారంభమయ్యాయి. అమ్మవారి ఉత్సవాలు ప్రారంభం కావడంతో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు, వార్తదినపత్రిక నాగర్‌కర్నూల్ జిల్లా స్టాఫర్ శ్రీ బచ్చు రామకృష్ణ, వెల్దండ మండల ఆర్యవైశ్య మభసభ అధ్యక్షులు ఉప్పు ఆంజనేయులు, పీఆర్ఓ మిర్యాల రాజయ్యలను అమ్మవారిని దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి ఉత్సవాల్లో పాల్గొని బోనాల ఊరేగింపు, జాతరను తిలకించారు. ఆలయానికి విచ్చేసిన ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు,వార్తదినపత్రిక నాగర్‌కర్నూల్ జిల్లా స్టాఫర్ శ్రీ బచ్చు రామకృష్ణ, ఉప్పు ఆంజనేయులు, మిర్యాల రాజయ్యలను ఆలయ చైర్మన్ వెంకటస్వామి, గ్రామ పెద్దలు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.

అమ్మవారిని దర్శించుకుంటున్న ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు, శ్రీ బచ్చు రామకృష్ణ, ఉప్పు ఆంజనేయులు, పీఆర్ఓ మిర్యాల రాజయ్యలు

శ్రీ బచ్చు రామకృష్ణ, ఉప్పు ఆంజనేయులు, మిర్యాల రాజయ్యలను సన్మానిస్తున్న ఆలయ చైర్మన్ వెంకటస్వామి

సమగ్ర శిక్ష ఉద్యోగులందరిని

విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులరైజ్ చేయాలి...

- సమగ్ర శిక్ష జిల్లా జేఏసీ అధ్యక్షులు పదర రమేష్‌రెడ్డి

డీఈఓకు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 04 ప్రభాతవార్త: సమగ్ర శిక్ష ఉద్యోగులందరిని విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులరైజ్ చేయాలని సూచిస్తూ మంగళవారం నుంచి రిలే నిరాహార దీక్షలు చేపట్టనున్నట్లు నాగర్‌కర్నూల్ జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగుల జేఏసీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం డీఈఓ గోవిందరాజులకు సమ్మె నోటీస్ అందించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పదర రమేష్‌రెడ్డి మాట్లాడుతూ విద్యాశాఖలో పనిచేయుచున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల జేఏసీ నాగర్‌కర్నూల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో పాత కలెక్టరేట్ ఆవరణలో తేదీ:05 నుంచి రిలే దీక్షలు చేపడుతున్నామన్నారు. గత 16 సంవత్సరాలుగా విద్యాశాఖ విభాగమైన సమగ్ర శిక్షలోని వివిధ విభాగాల్లో కాంట్రాక్ట్ విధానంలో చాలీ చాలాని వేతనాలతో విధులు నిర్వహిస్తున్నారన్నారు. తెలంగాణ వస్తే మా బతుకులు మారుతాయని, తెలంగాణ ఉద్యమంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ చురుకుగా పాల్గొని తెలంగాణ సాధించుకుంటే మా జీవితాల్లో మార్పు రాకపోవడం దురదృష్టకరమన్నారు. ఉద్యమ కాలంలో పలు సభల్లో సీఎం కేసీఆర్ మాట్లాడుతూ కాంట్రాక్ట్ ఉద్యోగులు అనే పదం లేకుండా చేస్తానని, కాంట్రాక్ట్ ఉద్యోగులందరిని క్రమబద్ధీకరిస్తామని హామీలిచ్చి ఇంకా అమలు చేయకపోవడం చాలా బాధకరమన్నారు. ఇటీవల ఒడిశా, హర్యనా, ఢిల్లీ తదితర రాష్ట్రాల్లో సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించి వారి జీవితాల్లో వెలుగులు నింపారని, అదే విధంగా ఇప్పటికైన తెలంగాణ ప్రభుత్వం సమగ్ర శిక్షణలో పనిచేస్తున్న రాష్ట్రాల్లో సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించి వారి జీవితాల్లో వెలుగులు నింపేలా తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ జిల్లా సమగ్ర శిక్ష జేఏసీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, సమగ్ర శిక్ష ఉద్యోగులు తదితరులు ఉన్నారు.

272 జీవో సవరించాలి..

- బులియన్, స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో నిరసన దీక్ష

నిరసన చేపట్టిన జడ్చర్ల స్వర్ణకారుల సంఘం సభ్యులు

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త : 272 జీవోను సమరించాలని, స్వర్ణకారుల జీవన వ్యవస్థపై దెబ్బకొడుతున్న కార్పొరేట్ వ్యవస్థలపై ప్రభుత్వం ఆజమాయిషీ చేయాలని డిమాండ్ చేస్తూ జడ్చర్ల బులియన్, స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో సోమవారం జడ్చర్లలో నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రజల జీవన వ్యవస్థలో పుస్తెల తాడు, మెట్టెలు కేవలం స్వర్ణకారులు మాత్రమే తయారు చేసేలా చట్టం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. స్వర్ణకారుల వృత్తులను నమ్ముకొని జీవిస్తున్న వేలాది మంది బతుకులు నేడు కార్పొరేట్ శక్తుల వల్ల ప్రశ్నార్థకంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. తమిళనాడు తరహాలో స్వర్ణకారుల వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, అన్ని కులాల మాదిరిగా 50ఏండ్లు పైబడిన స్వర్ణకారులకు రూ.5వేల పింఛన్ మంజూరు చేయాలని, ఆత్మహత్య చేసుకున్న స్వర్ణకారులకు రూ.5లక్షల బీమా అందజేయాలని, సంప్రదాయ బద్ధంగా పుస్తెలు, మెట్టెలు, నల్లపూసల దండలు, ఉంగరాలు స్వర్ణకారులే తయారు చేసేలా ప్రభుత్వం జీవో అమలు పరచాలని, కార్పొరేట్ సంస్థలకు ఇవ్వరాదని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వద్ద ఉనన 5మెన్ కమిటీలను అమలు పరచాలని కోరారు. నిరసనలో జడ్చర్ల పట్టణానికి చెందిన స్వర్ణకారులు పాల్గొన్నారు.

ఘనంగా హజ్రత్ మోహ్మద్ గౌస్‌బాబా గంధోత్సవం..

- మొహ్మద్ మక్దూమ్‌బాబా సజ్జాదెనషీన్‌ను సన్మానించిన భక్తులు - గంధానికి అడగడుగున ఘనస్వాగతం

బాబా గంధాన్ని తీసుకవస్తున్న మొహ్మద్ మక్దూమ్‌బాబా

దేవరకద్ర,సెప్టెంబరు 04 ప్రభాతవార్త: దేవరకద్రలో స్థానిక రైల్వేస్టేషన్ ఏరియాలో కొలువుదీరిన హజ్రత్ మోహ్మద్ గౌస్‌బాబా గంధోత్సవాన్ని ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ నెల బాబా 3వ ఉర్సు వేడుకలు ఈ నెల 2న అత్యంత ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రతి ఏడాది మొహ్మద్ గౌస్‌బాబా కుమారుడు మొహ్మద్ మక్దూమ్‌బాబా సజ్జాదెనషీన్ అధ్వర్యంలో ఈ ఉర్సు వేడుకలను నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే ఈ ఏడాది కూడ ఉర్సు వేడుకలకు నిర్వహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. పట్టణ పురవీధుల గూండా బాబా గంధం ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. గంధానికి పట్టణప్రజలు అడగడుగున ఘనస్వాగతం స్వాగతం పలికారు. ఉర్సు వేడుకల సందర్భంగా హజ్రత్ మోహ్మద్ గౌస్‌బాబా సమాదిని రకరకాల పూలతో అలంకరించారు. అలాగే దర్గాను రంగురంగుల విధ్యుత్ బల్బులతో శోభాయమానంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి వివిధ ప్రాంతాల నుండి భక్తులు అధికసంఖ్యలో దేవరకద్రకు తరలివచ్చారు. దర్గాలో ఫాతెహాలు నిర్వహించారు. మొక్కుబడిగల భక్తులు దర్గాపై పూలమాలలు వేసి తమ మొక్కుబడులు తీర్చుకొన్నారు. ఉర్సు నిర్వహకుడు మొహ్మద్ గౌస్‌బాబా కుమారుడు మొహ్మద్ మక్దూమ్‌బాబా సజ్జాదెనషీన్‌ను భక్తులు ఘనంగా సన్మానించారు. భక్తులు అధికసంఖ్యలో తరలిరావడంతో దర్గా ప్రాంతం భక్తులో కిటకిటలాడింది.

పూల అలంకరణలో మొహ్మద్ గౌస్‌బాబా సమాది

కేంద్ర ఎన్నికల కమిషన్ ఇచ్చిన ఆదేశాలు అమలు చేయాలి: డికె అరుణ

గద్వాల ప్రతినిధి, సెప్టెంబరు 04 ప్రభాతవార్త : కేంద్ర ఎన్నికల కమిషన్ ఇచ్చిన ఆదేశాలను రాష్ట్ర సెక్రెటరీ, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డికెఅరుణ అన్నారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో డికె అరుణ మాట్లాడుతూ ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి అఫిడవిట్‌లో తప్పుడు సమాచారం ఇచ్చారని హైకోర్టు ఇచ్చిన తీర్పుప్రకారం కేంద్ర ఎన్నికల కమిషన్ ఇచ్చిన కీలక ఆదేశాలను అసెంబ్లీ సెక్రెటరీ, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి అసెంబ్లీలో ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసే విధంగా అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు.

కోయిల్‌సాగర్‌లో పెరుతుగుతున్న నీటిమట్టం..

దేవరకద్ర,సెప్టెంబరు 04 ప్రభాత వార్త: జిల్లాలోని భారీ నీటిపారుదల కోయిల్‌సాగర్‌లో నీటిమట్టం పెరగడం సోమవారం మళ్ళీ ప్రారంభమైంది. తీలేర్ పంప్‌హౌజ్ ద్వారా కృష్ణ జలాలను కోయిల్‌సాగర్‌కు గత కొన్నిరోజులుగా తరతిస్తునారు. దీంతో కోయిల్‌సాగర్ వైపు కృష్ణమ్మ పరుగులు పెడుతుంది. దీంతో సోమవారంసాయంత్రం నాటికి ప్రాజెక్టులో నీటిమట్టం 27.9ఫీట్లకు చేరింది. దీంతో కోయిల్‌సాగర్ నిండుకుండను తలపిస్తుంది. ప్రాజెక్టు నుండి ఆయకట్టుకు నీటిని సరఫరా నిలిపివేశారు. దీంతో ప్రాజెక్టులో నీటిమ ట్టం పెరగుతు ంది. వర్షాలు కురవడం ప్రారంభ మైనప్పటికి ప్రాజెక్టులోని వచ్చి చేరే వాగుల నుండి నీరురావడం ప్రార ం భం కాలేదు. కోయిల్‌సాగర్ ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ స్థోమత 32.5 ఫీట్లు. ఇంకా 4.6 ఫీట్ల మేర నీరు వచ్చి చేరితే ప్రాజెక్టు షెట్టర్లను తెరు స్తారు. ప్రాజెక్టులోకి కొత్త నీరు వచ్చి చేరుతుండటంలో కోయిల్‌సాగర్‌కు జలకళ వస్తుంది. ప్రాజెక్టును చూడటానికి వచ్చే పర్యాటకుల సంఖ్య కూడ క్రమేపి పెరుతుంది.

చేపలు పట్టడానికి వెళ్ళి వ్యక్తి మృతి..

దేవరకద్ర,సెప్టెంబరు 04 ప్రభాతవార్త: దేవరకద్ర మండలం పుట్టపల్లిలో చేపలు పట్టడానికి వెళ్ళి ఓ వ్యక్తి ప్రమాదవశాత్తు మృతి చెందాడు. ఎస్ఐ వెంకటేశ్ కథనం ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. పుట్టపల్లి గ్రామానికి చెందదిన ముష్టిగొల్ల దశరథ(53) అనే వ్యక్తి ఆదివారం ఉదయం గ్రామ సమీపంలో ఉన్న గోపన్‌పల్లి గ్రామా శివారులో ఉన్న శేరిచెరువులో చేపలు పట్టడానికి వెళ్ళాడు. అయితే రాత్రి అయినప్పటికి దశరథ ఇంటికి తిరిగి రాలేదు. దీంతో సోమవారం దశరథ కోసం అయన కుటుంబసభ్యులు చెరువు వద్ద వెతకగా అక్కడ చెరువులో దశరథ మృతిచెంది ఉన్నాడు. దీంతో ఈ విషయాన్ని దశరథ కుటుంబసభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకొన్న పోలీసులు సంఘటన స్థలానికి వెళ్ళి శవపంచనామ నిర్వహించారు. చేపలు పట్టడానికి వెళ్ళి ప్రమాదవశాత్తు కాళ్లకు వల చుట్టుకొని దశరథ చెరువులో పడి మృతిచెందాడని మృతుడి తమ్ముడు శ్రీనివాసులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఈ సంఘటనపై కేసునమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ముష్టిగొల్ల దశరథ మృతి చెందడంతో పుట్టపల్లిలో విషాదం అలుముకొంది.

పోషన్ అభియాన్ కార్యక్రమంపై అవగాహన...

కల్వకుర్తిరూరల్, సెప్టెంబర్ 04 ప్రభాతవార్త: కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో వైద్యులు శివరాం ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పోషన్ అభియాన్ కార్యక్రమంపై సీడీపీఓ వెంకటమ్మ అవ గాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు ఎటువంటి పోషకాహారం తీసుకోవాలి, న్యూట్రిషిన్ కిట్ ఏ విధంగా వాడాలో సూచించారు. పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనే విషయాలను వివరించారు. సెప్టెంబర్ 1 నుంచి 30వరకు పోషన్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించి అవగాహన కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ పద్మావతి, గైన కాలజిస్ట్ డాక్టర్ అన్నపూర్ణ, డాక్టర్ విజయ్‌కుమార్, డాక్టర్ సింధు, నర్సింగ్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

బండర్‌పల్లి చెక్‌డ్యాంకు జలకళ..!

- అలుగు పారిన చెక్‌డ్యాం..
- పరిసరగ్రామాలలో పెరిగిన భూగర్భజలాలు
- నెరవేరిన మంత్రి హామి..
- ఎమ్మెల్యే ఆల చొరవతో త్వరగా పనులు..
- పాత వంతె

వ్యవసాయ ఆధారిత పరిశ్రమలదే

భవిష్యత్

- రైతుకు గిట్టుబాటు ధర లభించేందుకు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు
- దేశ చరిత్రలో రెండు సార్లు రుణమాఫీ చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ
- వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి
- బిజెపి నుంచి 100 మంది మంత్రి సమక్షంలో చేరిక

వనపర్తి ప్రతినిధి,సెప్టెంబర్4, ప్రభాతవార్త: వ్యవసాయ ఆధారిత పరిశ్రమ లదే భవిష్యత్తు అని, రైతుకు గిట్టుబాటు ధర లభించేందుకు ప్రభుత్వం ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేయనుందని, అందుకు రాష్ట్ర వ్యాప్తంగా పదివేల ఎకరాలను కేటాయించిందని వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. సోమవారం పెబ్బేరు మండల కేంద్రంలో శ్రీ సాయి రైస్ ఇండస్ట్రీని మంత్రి నిరంజన్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం పెబ్బేరు మండలం చెలిమిల్ల 5వ వార్డు నుండి బిజెపి వీడి మున్సిపల్ చైర్మన్ ఎద్దుల కరుణశ్రీసాయినాథ్, కౌన్సిలర్ గోపిబాబుఆధ్వర్యంలో బిఆర్ఎస్‌లో చేరిన 100 మందికి ఆయన కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతుబంధు, రైతుభీమా, రుణమాఫీ, ఉచిత కరెంటు, సాగునీళ్లు అందించి వంద శాతం పంటల కొనుగోళ్లు చేసి సీఎం కేసీఆర్ రైతుకు అండగా నిలిచాడని అన్నారు. సాంప్రదాయ వ్యవసాయం , సాంప్రదాయ పంటల నుండి రైతులను బయటకు తీసుకువచ్చేందుకు పంటల మార్పిడి వైపు నడిపిస్తుందని, ప్రభుత్వ ప్రోత్సాహం మూలంగా ఆయిల్ పామ్ సాగులో దేశంలో తెలంగాణ ద్వితీయ స్థానంలో నిలిచింది. మరో ఏడాదిలో ప్రథమస్థానంలో నిలవనున్నదని వెల్లడించారు. ప్రభుత్వ చర్యల మూలంగా తెలంగాణ రైతు ఇప్పుడిప్పుడే నిలదొక్కుకుంటున్నాడని, భవిష్యత్తులో తెలంగాణ రైతు దేశానికి ఆదర్శంగా నిలవబోతున్నాడని కొనియాడారు.

గడప గడపకు కాంగ్రెస్

కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుంది..ప్రతి ఇంటికి 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇస్తుంది : మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు

వీపనగండ్ల, సెప్టెంబర్ 4,ప్రభాతవార్త: గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో ప్రజలకు ఉద్దేశించి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు,వీపనగండ్ల మండల గోపాల్ దిన్నె గ్రామంలోని సోమవారం నాడు ప్రతి గడప గడపకు తిరుగుతూ ప్రజల దగ్గరికి వెళ్లి వారి సమస్యల గురించి తెలుసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసే సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు.రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ నిరుద్యోగ యువతకు రెండు లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్,అర్హులైన వారికి 4000 రూపాయలు పెన్షన్,పేద వారి ఇంటి నిర్మాణం కొరకు 5 లక్షల వరకు ఆర్థిక సహాయం అంబేద్కర్ అభయ హస్తం కింద ప్రతి ఎస్‌సి, ఎస్‌టీ కుటుంబానికి అంబేద్కర్ అభయ హస్తం కింద 12 లక్షల రూపాయల ఆర్థిక సహాయం కాంగ్రెస్ పార్టీ చేస్తుందని మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి జూపల్లి మాట్లాడుతూ,గోపల్ దీన్నే, గ్రామ ప్రజలకు త్రాగునీరు,పంట పొలాలకు సాగునీరు అందించి గ్రామాన్ని సస్యశ్యామలం చేశానని, కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ రుణం తీర్చు కునే అవకాశం వచ్చింది అని ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి కాంగ్రెస్ పార్టీనీ గెలిపించాలని మాజీ మంత్రి జూపల్లి కోరారు.ఈ కార్యక్ర మంలో

గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో మాట్లాడుతూ జూపల్లి కృష్ణారావు

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోదల బీరయ్య,ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఇంద్రకంటి వెంకటేష్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు,మండల రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు, నారాయణ రెడ్డి,ఎత్తం కృష్ణయ్య,మండల,రఘునాథ్ రెడ్డి,బాల్ రెడ్డి సుదర్శన్ ండ్డి, వెంకటేష్,కల్వరాల జగదీష్‌రెడ్డి,రంగవరం బిచ్చన్న,గోపి సర్వారెడ్డి, బాల పిర్,కావలిమహేష్ తులసిరాం,గోపాల్ దీన్నే మాజీ ఎంపి టిసి ఆంజనేయులు,కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు,మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,యువజన కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

భూత్పూర్ పీస్‌కు రాపిడ్ యాక్షన్ ఫోర్స్

భూత్పూర్,సెప్టెంబర్ 4,ప్రభాతవార్త: రానున్న ఎన్నికలను పురస్కరించుకుని ముందు జాగ్రత చర్యలుగా జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లకు రాపిడ్ యాక్షన్ ఫోర్స్‌ను రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా ఎస్పీ నరసింహ పంపారు. ఈ నేపథ్యంలో సోమవారం భూత్పూర్ పోలీస్ సర్కిల్ పరిధిలో డీఎస్పీ రమణారెడ్డి సమక్షంలో భూత్పూర్ పోలీస్ సీఐ రామకృష్ణ నేతృత్వంలో ఎస్సై శ్రీనివాసులు,సర్కిల్ ఎస్సైలతో పాటు మరో యాభై మంది కానిస్టేబుల్స్ భూత్పూర్ పీఎస్ ఆవరణలో కవాతు నిర్వహించారు. ఎన్నికల ముందు ఎట్టి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్టమైన చర్యల్లో భాగంగా రాపిడ్ యాక్షన్ ఫోర్స్ పనిచేస్తుందని సీఐ రామకృష్ణ తెలిపారు.

భూత్పూర్ పోలీస్ స్టేషన్‌లో కవాతు నిర్వహిస్తున్న రాపిడ్ యాక్షన్ ఫోర్స్

రైతుల హక్కులను నిర్వీర్యం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

అమరచింతలో నిర్వహించిన సంయుక్త కిషన్ మోర్చా జిల్లా సదస్సులో మాట్లాడుతున్న టీ సాగర్

అమరచింత,సెప్టెంబర్ 4,ప్రభాతవార్త:రైతుల హక్కులను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వర్యం చేస్తున్నాయని సంయుక్త కిషన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్ టి సాగర్, కో కన్వీనర్,కృష్ణారెడ్డి అన్నారు.సోమవారం అమరచింత మండల కేంద్రంలో బీసీ కాలనీ పద్మశాలి ఫంక్షన్ హాల్‌లో వామపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా సదస్సును ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని,కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, రైతులకు సమగ్ర చట్టం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో రైతులు పోరాటాలు చేస్తుంటే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పోలీస్ బలగాలతో 750 మంది రైతులను బలి చేసి రైతుల పై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపాలని వారన్నారు.రైతులు పెట్టుబడి కోసం వివిధ బ్యాంకులలో రుణాలు తీసుకున్న రైతులకు వడ్డీ మాఫీ చేస్తామని ప్రభుత్వం చెప్పిన ఇప్పటివరకు రైతులు తీసుకున్న రుణాలకు వడ్డీ మాఫీ చేస్తామని ప్రభుత్వం చెప్పిన ఇప్పటివరకు రైతులు తీసుకున్న రుణాలకు వడ్డీ మాఫీ చేయలేదని తక్షణమే మాఫీ చేయాలని వారి డిమాండ్ చేశారు.ఆదివాసులకు 2006 చట్టం ప్రకారం 11 లక్షల ఎకరాల భూమి ఉన్న ఆదివాసులకు హక్కు పత్రాలు ఇవ్వకుండా రైతులను ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయని వారన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని వ్యవసాయ రంగాన్ని కార్పొట్ సంస్థలను అప్పజెప్పకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.దేశవ్యాప్తంగా రైతుల డిమాండ్లను పరిష్కరించాలని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రైతులను మోసం చేస్తున్న విధానాన్ని ప్రజలకు వివరించడానికి దశలవారీగా ఉద్యమాలకు సిద్ధమవుతున్నామని రైతులు భాగస్వాములు కావాలని వారు రైతులను కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్కే యం జిల్లా నాయకులు బాల్ రెడ్డి, రాజన్న,బి వెంకటేష్,రాబర్ట్, రాజు, ప్రసాద్,అజయ్,తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టాలి

పానగల్,సెప్టెంబర్ 4,ప్రభాతవార్త: ఈ నెల 18 నుండి నాలుగు రోజులపాటు జరగబోయే పార్ట మెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశ పెట్టి కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఎమ్మెస్ పి జిల్లా ఇన్చార్జి గంధం లక్ష్మయ్య మాదిగ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విడిగార్లతో మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వస్తే వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెడతామని,తొమ్మిదేళ్లు గడుస్తున్నా నేటికి ఇచ్చిన హామీ నెరవేర్చలేకపోయారని అన్నారు.100 రోజుల్లో ఏ బి సి డిల వర్గీకరణ చేస్తామని మాట ఇచ్చి ఇప్పటికి తొమ్మిది సంవత్సరాలు గడుస్తున్న ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టకపోవడం శోచనీయం బిజెపి పెద్దలకు ఇప్పటికైనా చిత్తశుద్ధి ఉంటే ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంట్లో ప్రవేశ పెట్టి చిత్తశుద్ధి చాటుకోవాలని వారు డిమాండ్ చేశారు.అదే సమయంలో తెలంగాణ రాష్ట్రంలో మాదిగలు మాదిగ ఉపకులాలు నాయకులు కార్యకర్తలు కలిసి వచ్చి ఈ శీతాకాల సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు సాధించుకునే కొరకు ఏ పార్టీలో ఉన్న ఏ కుల సంఘంలో ఉన్న అందరూ మాదిగలు మాదిగ ఉపకులాల నాయకులు కలిసి..చిరకాలవాంఛ అయిన ఎస్సీ వర్గీకరణ బిల్లుసాధించుకునే క్రమంలో అందరూ కలిసిరావాలని కోరారు.ఎస్సీ వర్గీకరణ బిల్లు సాధించు కోలేక పోతేఎస్సీ.ఎస్సీ ఉపకులాలబిడ్డలకు ప్రత్యామ్నాయంలేదన్నారు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఎమ్మెస్ ఎఫ్ నాయకులు ఆయా పార్టీల ఎమ్మెల్యేల కు.ఎంపీలకు. ఎమ్మెల్సీలకు వినతి పత్రాలు అందజేసి ఎస్సీ వర్గీకరణ స్వాగ తిస్తున్న ప్రతి ఒక్కరినికలుపుకొనిఉద్యమాన్నిఉధృతంచేస్తామని పరోక్షంగా హెచ్చరించారు.

విద్యార్థికి ఘన సన్మానం

ఇటిక్యాల, సెప్టెంబరు 04 ప్రభాతవార్త: మండల పరిధిలోని ఎర్రవల్లి గ్రామ పంచాయతీకి చెందిన దాసన్న కుమారుడు సందీప్‌కు హైదరాబాద్‌లో ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ డాక్టర్ సీటు సాధించారు. తమ గ్రామానికి చెందిన విద్యార్థి సందీప్‌కు ఎంబిబిఎస్ డాక్టర్ సీటు సాధించడంతో సోమవారం ఇంటిదగ్గర ఎర్రవల్లి గ్రామ సర్పంచ్ రవి సగర సంఘం రాష్ట్ర కార్యదర్శి సత్యం,ఉపసర్పంచ్‌పద్మా వెంకటన్న,కాంగ్రెస్ నాయకులు వెంకటేష్,గ్రామ యువకులు చిన్న నరసింహులు, పోలీస్ నరేష్, పరశురాం, తిమ్మప్ప తదితరులు ఎంబిబిఎస్ సీటు సాధించిన విద్యార్థి సందీప్‌ను అలాగే తండ్రి దాసన్నను ఘనంగా శాలువా, పూలమాలలతో సత్కరించి మిఠాయిలు తినిపించి అభినందనలు తెలిపారు. విద్యార్థి సందీప్ 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఎర్రవల్లిలో గల సరస్వతి టెక్నో పాఠశాలలో చదువుకొని ఇంటర్ హైదరాబాదులో ప్రైవేట్ కాలేజీలో విద్యను అభ్యసించి ఎంబిబిఎస్ జాతీయ అర్హత పరీక్ష నీట్‌లో 443 మార్కులు సాధించగా హైదరాబాద్‌లో ఉన్న అరుంధతి ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు సాధించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు డాక్టర్ సీట్ సాధించిన సందీపను అభినందిస్తూ బాగా ఉన్నత చదువులు చదివి గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలనిపేద ప్రజలకు ఆరోగ్యసేవలు అందించాలని వారు ఆకాంక్షించారు.

రీజినల్ ట్రాన్స్ పోర్ట్ అథారిటీ సభ్యులుగా ఆవుల రమేశ్

వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్4, ప్రభాతవార్త: జిల్లా రీజినల్ ట్రాన్స్‌పోర్టు అథారిటీ సభ్యులుగా మాజీ కౌన్సిలర్, బిఆర్ఎస్ నేత ఆవుల రమేశ్ నియమితులయ్యారు. అథారిటీ చైర్మన్‌గా కలెక్టర్, కార్యదర్శిగా డిప్యూటి ట్రాన్స్ పోర్టు కమిషనర్ డిటిఓ, సభ్యులుగా ఆవుల రమేశ్ ఈ పదవుల్లో రెండేళ్లు కొనసాగుతారని వెల్లడించారు. ఈ మేరకు తెలంగాణ కార్యదర్శి శ్రీనివాస రాజు, సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆవుల రమేశ్ రీజినల్ ట్రాన్స్ పోర్టు అథారిటీ సభ్యులుగా నియమితులు కావడం పట్ల జిల్లా కేంద్రంలో పలువురు హర్షం వ్యక్తం చేశారు.

మహిళా సాధికారతకు అన్ని శాఖలు పనిచేయాలి

- వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్

వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్4, ప్రభాతవార్త: లింగ నిష్పత్తి తగ్గించి మహిళా సాధికారతకు అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం ఐడిఒసి ప్రజావాణి హాల్లో బెటి బచావో బేటి బడావో , మిషన్ ఇంద్ర ధనుస్సు పై జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఒక ప్రాంతంలో ఉన్న పిల్లలు, మహిళలను చూస్తే ఆ ప్రాంతం అభివృద్ధి గురించి తెలిసిపోతుందని చెప్పారు. పిల్లలు ఆరోగ్యవంతులు, మహిళలు ఆరోగ్యంగా సాధికారతతో ఉంటారో అట్టి ప్రాంతం అభివృద్ధి చెందిన ప్రాంతంగా ఉంటుందన్నారు. వనపర్తి జిల్లాను అభివృద్ధి చెందిన జిల్లాగా మార్చడానికి ఈ ప్రాంతంలో లింగ నిష్పత్తి తగ్గించి అమ్మాయిలకు ఉన్నత విద్య అభ్యసించే విధంగా చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు.గర్భిణీలకు రక్తహీనత లేకుండా పౌష్టికాహారం ఇవ్వడం,సమయానుసారంగా వైద్య పరీక్షలు చేయించడం, ప్రసవాలు ఆసుపత్రిలోనే జరిగే విధంగా చూడాల్సి ఉంటుందన్నారు. పుట్టిన ప్రతి బిడ్డకు తల్లిపాలు తాపించే విధంగా అవగాహన కల్పించడం, పిల్లలకు సరైన సమయంలో టీకాలు ఇప్పించడం పౌష్టికాహారం పరిశుభ్రత పై అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను ఆదేశించారు.సెప్టెంబర్1 నుండి పోషణ మాసం నాలుగు వారాల పాటు

మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్

నిర్వహించడం జరుగుతుందని దీనిని వనపర్తి జిల్లాలో పకడ్బందీగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. పిల్లలకు, మహిళలకు అందించే అన్ని రకాల సేవలను ఒకే గొడుగు కిందికి తెచ్చే మహిళా శక్తి అనే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. మహిళా సాధికరతను ప్రోత్సాహించేందుకు వారు ఉద్యోగ రీత్యా విధులకు వెళితే వారి పిల్లలను చూసుకోవడానికి ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మహిళలు ఎక్కడైనా ఆపదలో చిక్కుకుంటే ఏ శాఖ అయిన సరే ముందుగా మహిళను రక్షించి రక్షణ సహాయం అందించే విధంగా ఉండాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ యస్.తిరుపతిరావు, ఆర్డీఓ పద్మావతి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రామ మహేశ్వర రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రవి శంకర్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

18 సంవత్సరాలు నిండిన యువత ఓటర్‌గా నమోదు చేసుకోవాలి

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్4 ప్రభాతవార్త: అక్టోబర్ 1 నాటిని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకున్నందుకు వీలుగా నాగర్‌కర్నూల్ జిల్లాలో ఉన్న విశ్వ వికాస్ డిగ్రీ కళాశాలోని విద్యార్థులకు ఓటు నమోదుకై ఫామ్-6 లేదా ఓటర్ హెల్ప్ లైన్ యాప్‌ను ప్లేస్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకొని నమోదు చేసుకునే విధంగా జిల్లాలో గల స్వీప్ టీంద్వారా ప్రతి ఒక్క విద్యార్థి,విద్యార్థులకు అవగాహన కల్పించారు. మరియు ఓటు యొక్క విలువను తెలియజేస్తూ తప్పనిసరిగా ఓటును వినియోగించుటకు సూచన చేశారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటును నమోదు చేసుకొని వారి ఇంట్లో, గ్రామంలో ఓటర్లుగా 18 సంవత్సరాలు పైబడిన వారు ఉన్నచో గ్రామంలో ఉన్నటువంటి బీఎల్ఓల ద్వారా నమోదు చేసుకొనుటకు రోజు వారీగా కార్యక్రమము ప్రతి గ్రామ పంచాయతీలో, మున్సిపాలిటిలో స్థానిక బీఎల్ఓ ద్వారా ఓటర్ నమోదు కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తున్నందున ప్రతి ఒక్కరు నమోదు చేసుకోవడానికి ఏర్పాట్లు చేయడం జరిగిందని, మీ మీ గ్రామ పంచాయతీల్లో

విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

మున్సిపాలిటిలో కూడాఇట్టి నమోదు కార్యక్రమం జరుగుతున్నదని, అందరు విద్యార్థులకు తెలియజేయడమైనది. కార్యక్రమంలో జిల్లా స్వీప్ టీం, తహసీల్దార్ సిబ్బంది, సంబంధిత కళాశాల ప్రిన్సిపాల్స్, లెక్చరర్లు విద్యార్థులు హజరయ్యారు.

గద్దర్ సంస్మరణ సభ కరపత్రాల విడుదల

లింగాల, సెప్టెంబరు 04 ప్రభాతవార్త: ఈనెల 13న అచ్చంపేటలో జరిగే ప్రజా యుద్ధనౌక గద్దర్ సంస్మరణ సభకు సంబంధించిన కరపత్రాలను సోమవారం మండల కేంద్రంలోని సర్పంచ్ కోనేటి తిరుపతయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రాథోడ్, మహిళా అధ్యక్షురాలు ఇందిరమ్మ, టౌన్ అధ్యక్షులు పూజారి వెంకటయ్య విడుదల చేశారు. ఈ సందర్భంగా అచ్చంపేటలో ఈనెల 13న అమరవీరుల స్థూపం బస్టాండ్ ఆవరణలో జరిగే గద్దర్ సంస్మరణ సభకు కవులు, కళాకారులు, ప్రజా సంఘాలు, కుల సంఘాలు, ఉపాధ్యాయ సంఘాలు, ఉద్యోగ సంఘాలు, అంబేద్కర్ సంఘాలు,విద్యార్థి సంఘాలు, మహిళా సంఘాలు వచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ సభకు విమలక్క, జెవి రాజు, పాశం యాదగిరి, కర్ణాటక గద్దర్, ప్రొ॥ కాశీం, గద్దర్ కూతురు వెన్నెల వస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో సామాజిక కార్యకర్తబాలాజీసింగ్, పాతుకుల శ్రీశైలం, డివిజన్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు నాసరయ్య, యురేనియం వ్యతిరేక పోరాట సమితి జక్కగోపాల్, పాండు, యాదయ్య, లక్ష్మినారాయణ, వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ప్రారంభమైన గెల్వలాంబ మాత ఉత్సవాలు

వంగూరు, సెప్టెంబర్ 04 ప్రభాతవార్త: కరుణించు... కాపాడు తల్లి అంటూ వంగూరు మండల కేంద్రంలో శాలీవాహనులు నజర్ బోనం, వైశ్యులు బోనాలతో అమ్మవారికి సమర్పించారు. గెల్వలాంబ మాత బోనాలు ప్రతి ఏటా అనవాయితీగా నిర్వహించడం ఈ ప్రాంత ప్రజల సుఖ సంతోషాలతో కూడి ఉంటుంది. అమ్మవారి ఉత్సవాలు అంగరంగా వైభవంగా మొదటి రోజు సోమవారం ప్రారంభమయ్యాయి. ఉత్సవాల ప్రారంభానికి పలువురు అతిథులు విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మ కరుణించి ఈ ప్రాంత ప్రజలను ఎల్లవేళలా సుఖ సంతోషాలతో ఉండే విధంగా కాపాడాలంటూ పలువురు అమ్మవారిని వేడుకున్నారు. వంగూరు మండల ప్రజల ప్రగాఢ నమ్మకమైన గెల్వలాంబ మాత ఉత్సవాల్లో పాల్గొని శ్రావణమాసంలో అమ్మవారిని దర్శించుకోవడంఎంతో అదృష్టమని ఆయన పేర్కొన్నారు. అమ్మవారికి ముడుపులు, మొక్కులు చెల్లిస్తే ఆమె కరుణ కటాక్షలు పొందవచ్చునని ఆయన అన్నారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా మల్లయ్యస్వామి బోనాలు

బోనాలతో ఊరేగింపుగా వస్తున్న మహిళలు

వెల్దండ, సెప్టెంబర్ 04 ప్రభాతవార్త: వెల్దండ మండలం పెద్దాపూర్ గ్రామంలో గొల్లకుర్మల ఆరాధ్యదైవమైన మల్లయ్య స్వామి బోనాలు సోమవారం అంగరంగా వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా గొల్ల కుర్మలు పసుపు, కుంకుమతో బోనం కుండలను అలంకరించి ఊరేగింపుగా గ్రామంలోని మల్లయ్య స్వామి దేవాలయానికి తీసుకెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలను సమర్పించారు. బోనాల వేడుకల్లో పోతురాజుల వినాస్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉప సర్పంచ్ అలివేలు శ్రీశైలం,నాయకులు నెంటరాజు,మల్లయ్య,ఐలెన్, రామచంద్రయ్య, సాయిబాబా, పర్వతాలు, శ్రీనుయాదవ్, కొండలు, మహేష్, యాదగిరి, మల్లేష్‌యాదవ్ తదితరులు ఉన్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

ఆర్థిక సహాయం అందిస్తున్న దృశ్యం

వెల్దండ, సెప్టెంబర్ 04 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని దండు భీమమ్మ ఇటీవల మృతి చెందారు. మృతురాలి కుటుంబాన్ని నియోజకవర్గ కన్వీనర్ వై.శేఖర్‌రెడ్డి, బీజేపీ దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు కుర్మిద్ద యాదగిరి,సీనియర్ నాయకులు చిందంకృష్ణయ్యలు పరామర్శించి రూ.6 వేల ఆర్థిక సహాయం అందించారు. కుటుంబానికి అండగా ఉండి భరోసా కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో రేవల్లి మల్లేష్, గంగాపురం పాండు, గెల్వయ్య,కంటంరవి, శ్రీశైలం, పర్వతాలు, జగన్, బాలయ్య ఉన్నారు.

కరాటేలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులు

ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పతకాలు అందజేసిన దృశ్యం

మాగనూరు, సెప్టెంబరు 04 ప్రభాతవార్త: నారాయణపేట డివిజన్ 16 నేషనల్ చాంపియన్‌షిప్ కరాటే విభాగంలో భాగంగ శ్రీ ప్రతిభ విద్యా నికేతన్ పాఠశాల విద్యార్థులు కరాటేలో పాల్గొని వాకిటి శృతి, ప్రజ్వల్, శృతి ముగ్గురు బంగారు పతకాలు సాధించారు.లావణ్య, వైష్ణవి, వైష్ణవిలు కాంస్య పతకాలు సాధించినందుకు గాను కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉమ్మడి మహబూబ్‌నగర్ ఎంపి శ్రీనివాస్‌రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందజేసి విద్యార్థులకు అందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వరి, సువర్చల, సంధ్య, భారతి, నర్సింలు, ఏసు ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఇందుకోసం సహకరించిన ప్రతి విద్యార్థి తల్లిదండ్రులకు ఆపాఠశాల తరపు నుండి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

రేపు రామాలయ నిర్మాణానికి భూమిపూజ

ఏర్పాట్లను పరిశీలిస్తున్న గ్రామ సర్పంచ్

కోయిల్‌కొండ, సెప్టెంబరు04 ప్రభాతవార్త: మండల కేంద్రమైన కోయిల్ కొండకు అతి సమీపంలో వెలసిన శ్రీరామకొండ దివ్య క్షేత్రంలో నూతన రామాలయ నిర్మాణానికి నారాయణపేట ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి ఈనెల 6న రూపాయలు 10 కోట్లతో భూమిపూజ చేయడం జరుగు తుందని కోయిల్‌కొండ గ్రామ సర్పంచ్ బి. కృష్ణ తెలిపారు. సోమవారం ఆయన నూతన రామాలయ నిర్మాణం భూమిపూజ పనులను పరిశీలించారు. శ్రీరామకొండ దివ్యక్షేత్రంలో రేపు ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి చేత భూమిపూజ పనులు ప్రారంభించనున్న నేపథ్యంలో రామకొండలో ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో ఏఈవెంకట్‌రెడ్డి, స్థానిక ఎస్సై విజయభాస్కర్‌ఆలయ అర్చకులుడిఎంరాఘవేంద్రరావు,పాండు పాల్గొన్నారు.

పాఠశాలలో ప్రొజెక్టర్ ఏర్పాటు

ఉప్పునుంతల, సెప్టెంబరు04 ప్రభాతవార్త: మండల కేంద్రమైన ఉప్పు నుంతల ప్రాథమిక బాలికల పాఠశాలలో సోమవారం స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం హన్మంతురెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు విద్యాబోధన అందించడంలో ఎంతో కీలక పరిమాణాలు అభివృద్ధి చెందుతున్నాయని, హైటెక్ యుగంలో డిజిటల్ విద్య ద్వారా విద్యార్థులను ఉన్నతమైన స్థాయికి పంపించడానికి ఎంతో దోహదపడుతున్నాయన్నారు. దీంతో విద్యార్థులకు జ్ఞాపకశక్తిని పెంపొందించి ఎన్నో అంశాలను తొందరగా అలవర్చుకునే అవకాశం ఉంటుందని అన్నారు. పాఠశాలలో ప్రొజెక్టర్ ఏర్పాటు చేసుకున్నందుకు ఉపాధ్యాయులను కాంప్లెక్స్ హెచ్ఎం హన్మంతురెడ్డి ప్రత్యేకంగా అభి నందించారు. కార్యక్రమంలో ఆ పాఠశాల హెచ్ఎం కట్ట నర్సింహారెడ్డి, ఉపాధ్యాయులు వెంకటలక్ష్మి, రాంచంద్రారెడ్డి,శేఖర్ ముదిరాజ్, విద్యార్థినిలు పాల్గొన్నారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఆరుగురు ఉపాధ్యాయులు

ఇటిక్యాల, సెప్టెంబరు04 ప్రభాతవార్త: సెప్టెంబరు 5 జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న ఉత్తమ ఉపాధ్యాయులను ఆరుగురిని ఎంపిక చేసినట్లు ఎంఈఓ రాజు తెలిపారు. ధర్మవరం ఉన్నత పాఠశాలలో శంకరయ్య, వల్లూరు ఉన్నత పాఠశాలలో జావిద్, బి. వీరాపురం ఉన్నత పాఠశాలలో శివశంకర ప్రసాద్, అలాగే ఇటిక్యాల ప్రాథమికోన్నత పాఠశాలలో శ్రీనివాస్, ధర్మవరం ప్రాథమికోన్నత పాఠశాలలో రత్నయ్య, కొత్త దేవరపల్లి ప్రాథమిక పాఠశాలలో శంకర్‌లను ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు.వీరికి మంగళవారం జిల్లా కేంద్రంలోని బాలభవన్‌లో కలెక్టర్ వల్లూరు క్రాంతి, జిల్లా విద్యాధికారి సిరాజుద్దిన్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయులపురస్కారం ప్రశంసా పత్రాలు సన్మానాలు ఏర్పాటు చేసినట్లు ఎంఈఓ రాజు తెలిపారు.

ఇంటర్ ప్రవేశాలకై దరఖాస్తు చేసుకోండి

● జూనియర్ కళాశాల ఇంఛార్జి ప్రిన్సిపల్ అంబాజీ

చిన్నచింతకుంట, సెప్టెంబరు04 ప్రభాతవార్త: చిన్నచింతకుంల మండలానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు చేయడంతో 2023,2024 విద్యా సంవత్సరానికిగాను ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశానికై దరఖాస్తులు చేసుకోవాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంచార్జి ప్రిన్సిపల్ అంబాజీ తెలిపారు. సోమవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఈవిద్యా సంవత్సరంలో ఇంటర్ మొదటి సంవత్సరానికి గాను ప్రవేశానికై అడ్మిషన్లు జరుగుతున్నాయని ఆసక్తి ఉన్న విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని ఆయన కోరారు. మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లోని పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు అర్హులన్నారు. జూనియర్ కళాశాలలో ప్రవేశానికై ఈనెల 16 వరకు దరఖాస్తు చేసుకోవాలనిఆయన కోరారు.ఈ జూనియర్‌కళాశాలలో ఎంపిసి, బైపిసి, సిఇసి, హెచ్‌ఈసి గ్రూపులు ఉన్నాయన్నారు. ఆయా గ్రూపుల్లో ప్రవే శానికై విద్యార్థులు పదవ తరగతి పూర్తి చేసిన టిసి, ఒరిజినల్ ఎస్ఎస్సి మెమో, ఒకటి నుంచి10వరకుచదువుకున్నబోనఫైడ్‌కుల ధృవపత్రంఆధార్ జిరాక్సులతోపాటురెండుపాస్‌ఫొటో సైజ్‌ఫొటోలుతీసుకురావాలని ఆయన తెలిపారు.

ఓటరు జాబితా పకడ్బందీగా నమోదు చేయాలి

చిన్నచింతకుంట, సెప్టెంబరు 04 ప్రభాతవార్త: మండలంలోని ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఉన్న బిఎల్ఓలు పకడ్బందీగా ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకోవాలని తహసిల్దార్ కృష్ణయ్య సూచించారు. సోమవారం మండల మహిళా సమాఖ్య సమావేశ మందిరంలో బిఎల్ఓల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ఓటరు సంబంధించిన ఆధార్ కార్డుతో పాటు ఎస్ఎస్సి మెమో ఆధారంగా నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. ఓటరు జాబితాలో ఎక్కడ తప్పులు దొర్లకుండా బిఎల్ఓలు అప్రమత్తంగా పని చేయాలన్నారు.రెండు రోజులుగా ఎంత మందినూతన ఓటర్లను ఓటరు జాబితాలో నమోదును పరిశీలించారు. సమావేశంలో ఆర్ఐ తిరుపతయ్య తదితరులు ఉన్నారు.

లోక్ అదాలత్ ద్వారా పెండింగ్ భూ తగాదా కేసు పరిష్కారం

వనపర్తి ప్రతినిధి,సెప్టెంబర్04, ప్రభాతవార్త: జిల్లా కేంద్రం లోని న్యాయ స్థానంలో ఏడేళ్ల క్రితం నమోదైన భూతగాదా కేసు లోకాదాలత్ ద్వారా సోమవారం పరిష్కారం అయినట్టు జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి.సీనియర్ జడ్జి.రజిని తెలిపారు.వనపర్తి సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో వనపర్తి పట్టణానికి చెందిన తల్లీ కూతుళ్ళ మధ్య భూమి భాగ పరిష్కార కేసు నంబర్ ఓఎస్.2,16 నమోదైంది.అప్పటినుంచి కేసు నడుస్తూ ఇరు పక్షాల న్యాయవాధులు క్లైంట్ తో చర్చించి రాజీ కుదిరించడంతో ఏడేళ్లుగా కోర్టులో ఉన్న కేసు లోకాదాలత్ ద్వారా రాజీ కుదిర్చి పరిష్కరించినట్టు జడ్జి రజిని తెలిపారు.కేసు వేసిన వారి తరపున న్యాయవాది శ్రీనివాసచారి,రఘు డిపెండోరన్స్ తరపున పాల్గొని రాజీ కుదిర్చినట్టు తెలిపారు.రాజీమార్గంలోనే కేసులు పరిష్కరించుకోవచ్చని అందుకు జాతీయ లోకాదలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి రజిని కోరారు.

కాంగ్రెస్ పార్టీతోనే నిరుపేదలకు లబ్ధి

కాంగ్రెస్ నాయకులు తూడిమేగారెడ్డి

ఖిల్లాఘనాపురం,సెప్టెంబర్ 04,ప్రభాతవార్త: ఖిల్లా ఘనాపురం రానున్న శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రంలోనీ నిరుపేదలందరికీ లబ్ది చేకూరుతుందని కాంగ్రెస్ నాయకులు తూడి మేఘా రెడ్డి ఆదివారం మండల పరిధిలోని ఆముదంబండ తండాల్లో తిరగబడుదాం తరిమికొడదాంలో కార్యక్రమంలో భాగంగా ప్రజలతో అన్నారు. గడపగడపకు కాంగ్రెస్ ఈ సందర్భంగా తుడి మేఘరెడ్డి ప్రజలతో మాట్లాడుతూ రాబోవు సంక్రాంతి పండుగ నుంచి తెలంగాణ రాష్ట్రానికి పట్టిన దరిద్రం వదిలి మంచి రోజులు వస్తాయన్నారు.రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని నాటి నుంచి మహిళలకు 500 కే సిలిండర్,మహిళా విద్యార్థులకు ఉచితంగా స్కూటీల పంపిణీ చేస్తుంది అని రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఏకకాలంలో చేస్తుందని, రైతు డిక్లరేషన్,యూత్ డిక్లరేషన్ మహిళా డిక్టరేషన్, గిరిజన డిక్లరేషన్‌లాంటి పథకాలను ప్రవేశ పెట్టి ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని ఆయన ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో సాయి చరణ్ రెడ్డి లింబ్య నాయక్, లక్ష్మణ్ నాయక్,బాబు,శంకర్,రవి,పూల్యతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, మహిళలు యువకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

నారాయణపేట ప్రతినిధి,సెప్టెంబరు 04 ప్రభాతవార్త: జాతీయ హెల్త్ మిషన్ ఎన్‌హెచ్ఎంలో రాష్ట్ర వ్యాప్తంగా పని చేస్తున్న 16000ల మంది కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ సిబ్బంది సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏఐటియుసి నారాయణపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కొండన్న డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఎన్‌హెచ్ఎం కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఈనెల ఒకటో తేదీనుంచి రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న నిరవధిక సమ్మెలో భాగంగా నాల్గవరోజు అయిన సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డిఎంహెచ్ఓ శైలజకు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందించారు.ఈ సందర్భంగాకొండన్న మాట్లాడుతూ సంవత్సరాల తరబడి తెలంగాణ రాష్ట్రంలో అనేక వ్యయ ప్రయా సాలకోర్చి అతి తక్కువ వేతనాలతో ప్రభుత్వానికి కట్టు బానిసల్లా వెట్టిచాకిరి చేస్తున్న 42 రకాలవివిధ కేటగిరీల 16000మంది కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ సుదీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిష్కరించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేత నం చెల్లించాలని, ఈఎస్ఐ హెల్త్ కార్డులు అందించాలని10లక్షల రూపాయల ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని, జీఓనంబర్ 510,60 జిఓ అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పిస్తూ అందరిని రెగ్యులరైజ్ చేయాలని కొండన్న డిమాండ్ చేశారు.కార్యక్రమంలో ఏఐటియుసి తెలంగాణ రాష్ట్ర ఎన్‌హెచ్ఎం కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు రవికుమార్, అశ్వక్, రాఘవేందర్, ప్రేంసాగర్, రాజేష్, చంద్రకాంత్, అజర్ పాల్గొన్నారు.

విద్యార్థినిని వేధించారని.. మందలించిన పాఠశాల యాజమాన్యం

మూడు రోజుల తర్వాత కొందరు యువకులతో పాఠశాల యాజమాన్యంపై దాడిచేసిన వైనం

నారాయణపేట ప్రతినిధి, సెప్టెంబరు 04 ప్రభాతవార్త: నారాయణపేట జిల్లా మక్తల్ మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో ఏడవ తరగతి చదివే విద్యార్థినిని ఓ వ్యక్తి మధ్యాహ్నం సమయంలో పాఠశాల నుంచి సంగంబండ రిజర్వాయర్ వైపునకు బైక్‌పై తీసుకొని వెళుతుండగా కొంతమంది యువకులు చూసి పాఠశాల యాజమాన్యానికి సమాచారం ఇచ్చారు. వెంటనే స్పందించిన పాఠశాల యాజమాన్యం ఆ ప్రదేశానికి వెళ్లి ఆ విద్యార్థిని పాఠశాలకు తీసుకువచ్చి ఆ వ్యక్తి కుటుంబ సభ్యులను పిలిచి మందలించి పంపించారు. సోమవారం మధ్యాహ్నం సమయంలో కొంత మంది యువకులను తీసుకుని వచ్చి పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయులపై విచక్షణా రహితంగా దాడిచేసినట్లు సమాచారం. దాడిచేసిన అనంతరం సదరు వ్యక్తి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి వెళ్లగా పోలీసులు పూర్తి సమాచారం సేకరించడం కొరకు పాఠశాల యాజమాన్యాన్ని సంప్రదించడం జరిగిందన్నట్లు తెలిసింది. దాడి జరిగిన దృశ్యాలు మొత్తం సిసి ఫుటేజీలో రికార్డు అయినట్లు విశ్వసనీయ సమాచారం. ఇంత జరిగినా పోలీసులు కేసు నమోదు చేశారా లేదా తెలియాల్సి ఉంది.

● పంటలకు ప్రాణం పోసిన వర్షం

● అల్పపీడన ద్రోణి ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా విస్తారంగా కురుస్తున్న వర్షాలు

దేవరకద్ర, సెప్టెంబరు 04 ప్రభాతవార్త: జిల్లాలో అల్పపీడన ద్రోణి కారణంగా శనివారం అర్ధరాత్రి నుండి వర్షాలు కురవడం ప్రారంభమైంది. దీంతో కురుస్తున్న వర్షాలు ఎండుతున్న పంటలకు ప్రాణం పోసినట్లయింది. వర్షాలు విస్తారంగా పండుతాయనే ఆశతో జిల్లా వ్యాప్తంగా రైతులు వివిధ పంటలను సేద్యం చేస్తున్నారు. అయితే ముందు మురిపించిన వర్షాలు తీరా ముఖం చాటేయడంతో వేసిన పంటలు ఎండుముఖం పట్టడం ప్రారంభమయ్యాయి. దీంతో రైతులు ఎంతో అయోమయానికి గురయ్యారు. ఈ తరంలో వర్షాలు కురవడంతో రైతులు ఆనందం వ్యక్తపరుస్తున్నారు. ఎట్టకేలకు వరుణ దేవుడు కరుణించడంతో అన్నదాతలు సంతోషం వ్యక్తపరుస్తున్నారు. గత 15 రోజులుగా తీవ్ర వర్షాభావ ప్రభావంతో వాతావరణం వేసవి కాలాన్ని తలపించింది. అయితే వర్షాలు కురవడం ప్రారంభం కావడంతో వాతా వరణం ఒక్కసారిగా చల్లబడింది. ప్రధానంగా ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు ఆరుతడి పంటలకు జీవం పోసినట్లయింది. దాదాపు నెల రోజులుగా వర్షాలు కురవకపోవడంతో వివిధ ఆరుతడి పంటలు ఎండిపోవడం ప్రారంభమయ్యాయి. దీంతో కురుస్తున్న వర్షం పంటలకు ఎంతో మేలు చేకూరుస్తుంది.జిల్లా వ్యాప్తంగా 3,77,917 ఎకరాల్లో పంటలు సాగుతాయని వ్యవసాయశాఖ అధికారులు అంచనా వేశారు. 3,05,427 ఎకరాలు మాత్రమే సాగయ్యింది. దాదాపుగా రోజులపాటు వర్షాలు కురవకపోవడంతో పంటల ఎదు గుదల, దిగుబడిపై ఇది తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని రైతులు ఆందోళన వ్యక్తపరుస్తున్నారు. చెరువులు, కుంటలలోకి వచ్చి చేరుతున్న నీరు జిల్లాలో వర్షాలు కురవడం ప్రారంభం కావడంతో మళ్లీ చెరువులు,కుంట ల్లోకి నీరువచ్చి చేరడం ప్రారంభమైంది. రెండు నెలల క్రితమే వర్షాలు కుర వడంతో చెరువులు కుంటల్లోకి మోస్తరు. అయితే మళ్లీ వర్షాలు కురవడం ప్రారంభ కావడంతో వాటిలోకి నీరు వచ్చి చేరుతుంది. దీంతో చెరువులు, కుంటల మీద ఉన్న ఆయకట్టు రైతులు సంతోషం వ్యక్తపరుస్తున్నారు. వర్షాలు రావడంతో చెరువులు, కుంటలకు జలకళ వస్తుంది.

కళకళలాడుతున్న పత్తిపంట

రైతులకు పంట రుణాలు మాఫీ

◆ వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు

వనపర్తి ప్రతినిధి,సెప్టెంబర్ 04,ప్రభాతవార్త: రైతుల పంట రుణాలు మాఫీ చేసినట్టు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ప్రకటించారు. సోమవారం ఎస్.ఎల్.బి.సి లో బ్యాంకర్లతో చర్చించిన తర్వాత సాయంత్రం హైదరాబాద్ నుండి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కె.ఇంద్రకరణ్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తో కలిసి జిల్లా కలెక్టర్లు,వ్యవసాయ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పంట రుణాలు మాఫీ పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా రాష్ట్రంలో 42 లక్షల మంది రైతులకు రుణ మాఫీ చేయాల్సి ఉండగా నేడు 18.75 లక్షల మంది రైతులకు లక్ష రూపాయల చొప్పున రుణమాఫీ చేసినట్టు ప్రకటించారు.ఇందులో తక్కువ రుణం నుండి ఎక్కువ రుణం ఉన్న వారికి రుణమాఫీ ఉన్న వారికి క్రమంగా మిగిలిన ఉంటుందన్నారు.అయితే సోమవారం రోజు చేసిన 18.75 లక్షల మంది లో 17.15 లక్షల మంది రుణ ఖాతాల్లో నేరుగా జమ కావడం జరిగిందన్నారు. మిగిలిన 1.60 లక్షల మంది రైతులకు వివిధ కారణాల వల్ల జమ కాలేదని తెలిపారు.ఇందులోనూ 95 వేల మంది రైతులకు రైతుబంధు ఖాతాల ద్వారా త్వరలో జమ చేయడం జరుగుతుందన్నారు.మరో 48 వేల మందికి ఆధార్ కార్డు ఆధారంగా ఎన్.పి.సి.ఐ సహకారంతో వారి బ్యాంకు ఖాతాలు ఎక్కడ ఉన్నాయో గుర్తించి వారి ఖాతాలో సైతం జమ చేయడం జరుగుతుందని తెలియజేశారు.మిగిలిన 16 వేల మందికి మాత్రం ఖాతాదారులు మరణించడం వల్లనో లేకభూమి అమ్ముకోవడంలేదా ఇతర కారణాలు వల్ల వారిని గుర్తించలేకపోయామని అన్నారు.అదేవిధంగా సోమవారం రోజు జరిగిన రుణ మాఫీ లో 6.54 లక్షల మంది రైతులకు రుణమాఫీ జరిగి కొత్త వంట రుణాలు మంజూరు చేయడం జరిగిందన్నారు.మిగిలిన 12 లక్షల మంది రైతులకు సైతం బ్యాంకర్లతో మాట్లాడి కొత్త క్రాప్ లోన్ ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. అనంతరం ఆసరా

వీడియో కాన్ఫరెన్సలో పాల్గొన్న కలెక్టర్ తేజస్ నంద లాల్ పవర్, అధికారులు

పెన్షన్ పై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సమీక్ష నిర్వహించారు. ఆసరా పెన్షన్ పొందుదూ మరణించిన వారి స్పౌజ్ ను గుర్తించి ఆసరా పెన్షన్ మంజూరు చేసే ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు.కొత్త ఆసరా పెన్షన్లు ప్రజాప్రతినిధుల ద్వారా ఇప్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కారుణ్య నియామకాలు జిల్లాలో ఉన్న వాటిని సత్వరమే పరిష్కరించి విద్యార్హత ను బట్టి జూనియర్ అసిస్టెంట్ లేదా నాల్గన తరగతి ఉద్యోగులుగా నియామకాలు చేయాలని కలెక్టర్లను సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో రైతు రుణమాఫీ అయిన రైతులకు కొత్త క్రాప్ లోన్ ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.కారుణ్య వియామకాల పై వివరిస్తూ జిల్లాలో సూపర్ న్యుమరి పోస్టు కింద అర్హత ఉన్న 18 మందికి జూనియర్ అసిస్టెంట్ లుగా కారుణ్య నియామకాలు ఇవ్వడం జరిగిందని ఒకరికి నాల్గవ తరగతి ఉద్యోగినా నియామకం కల్పించడం జరిగిందన్నారు. జిల్లా వ్యవసాయఅధికారి సుధాకర్,ఆర్టీవో పద్మావతి,గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నర్సింహులు,కలెక్టరేట్ ఎ.ఒ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పదేళ్ల ప్రజాప్రస్థాన ప్రాదయాత్రకు బ్రహ్మరథం పడుతున్న ప్రజలు

● 2024 అధికారం దిశగా బీఆర్ఎస్ ● బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ యాదవ్, డీసీసీబీ డైరెక్టర్ జక్క రఘునందన్‌రెడ్డి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ యాదవ్, డీసీసీబీ డైరెక్టర్ జక్క రఘునందన్‌రెడ్డి

నాగర్‌కర్నూల్ ప్రతినిది, సెప్టెంబర్04 ప్రభాతవార్త: పదేళ్ల ప్రజాప్రస్థాన పాదయాత్రలో ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డికి మద్దతుగా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బైకాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే కాంప్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ యాదవ్, డీసీసీబీ డైరెక్టర్ జక్క రఘునందన్‌రెడ్డిలు మాట్లాడుతూ వర్షాల కారణంగా పాదయాత్రను నిలిపివేశారని, గురువారం గట్టుపల్లి గ్రామం నుంచి ఎమ్మెల్యే పాదయాత్ర మొదలవుతుందన్నారు. గతంలో తెల్కపల్లి మండలంలో ఏసిన పాదయాత్రకు ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందని, 2014, 2018లో బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఏవిధంగా ప్రజలు మద్దతిచ్చారో అదే తరహాలో 2023లో నిర్వహించే ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజల మద్దతు బలంగా ఉంటుందని హర్షం వ్యక్తం చేశారు. కేసీఆర్ సంక్షేమ పథకాలు, ఎంజెఆర్ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డిని మూడోసారి ప్రజలు గెలిపించడం ఖాయమన్నారు.కాంగ్రెస్ నాయకుల మధ్య సమన్వయం లేక ఒకరికొకరు ద్వేషించుకుంటున్నారని, అందులో ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డిని లాగడం సరికాదని వారు హెచ్చరించారు.ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి గత 25 సంవత్సరాల ఆయన రాజకీయ జీవితంలో ఆయన స్వలాభం కోసం ఆరు సార్లు పార్టీలు మారారని, పార్టీలు మారడం ఆయనకు కొత్త కాదని, వెన్నతో పెట్టిన విద్య అని ఎద్దేవా చేశారు. కూచకుళ్ల దామోదర్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలోతిరగాలని డిమాండ్ చేశారు.నాగం జనార్ధన్‌రెడ్డి గతంలో ఎమ్మెల్యేగా, మంత్రిగా పదవులు అనుభవించి కూడా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో విఫలమయ్యారని, ఇలాంటి నాయకుడు ఈ సారి నేనే ఎమ్మెల్యే అంటూ సమావేశాలు పెట్టిచెప్పడం హాస్యస్పదమన్నారు.ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డిపై ఎవరెన్ని కుట్రలు, కుతంత్రాలు ఏసిన ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని,ప్రజలు బీఆర్ఎస్ పార్టీ వైపేఉన్నారని ధీమావ్యక్తం చేశారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ కుర్మయ్య, జెడ్పీటీసీ శ్రీశైలం, మాజీ మార్కెట్ చైర్మన్ దొడ్ల ఈశ్వర్‌రెడ్డి, మండల అధ్యక్షులు మాధవరెడ్డి, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, సుబ్బారెడ్డి తదితరులు ఉన్నారు.

ఎస్సీ కులధృవీకరణ పత్రాలు ఇవ్వవద్దు

డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి పత్రం ఇచ్చిన ఎమ్మార్పీఎస్ నాయకులు

ఇటిక్యాల, సెప్టెంబరు 04 ప్రభాతవార్త: మండలంలో బిసి కులంలోని కురువ, కురుమ నకిలీ మాదాసి కురువలకు ఎస్సీ కుల ధృవీకరణ పత్రాలు జారీ చేయవద్దని సోమవారం డిప్యూటి తహసిల్దార్ నందినికి ఎమ్మార్పీఎస్ నాయకులు వినతి పత్రం సమర్పించారు. వినతి పత్రంలో మాదాసి కురువల పేరుతో నకిలీ మాదాసి, మాదారి కురువలు ఎస్సీ కుల ధృవీకరణ పత్రాలు తీసుకోవడం జరుగుతుందని ఇక్కడ మాదాసి మాదారి కురువ కులస్తులు ఈ ప్రాంతంలో లేరని గతంలో పని చేసిన జిల్లా కలెక్టర్ టికె శ్రీదేవి ఒక కమిటి వేసి పూర్తి నివేదికను కూడా అప్పటి రాష్ట్ర ప్రభుత్వానికి పంపడం జరిగిందని ఈ అంశంపై విచారణ జరిపి గతంలో జారీ చేసిన ఎస్సీ కుల ధృవీకరణ జరిపి గతంలో జారీ చేసిన ఎస్సీ కుల ధృవీకరణ సర్టిఫికెట్లు ఉన్నట్లయితే వాటిని రద్దు చేయాలని వారిపై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో డిప్యూటి తహసిల్దార్‌ను కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రాజేష్, ప్రేమ్, మణిరత్నం, మార్కండేయులు, రవింద్ర బాబు తదితరులు ఉన్నారు.

తహసీల్దార్ కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా

దామరగిద్ద, సెప్టెంబరు 04 ప్రభాతవార్త: మధ్యాహ్న బోజన కార్మికుల బిల్లులు మంజూరు చేయాలని తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు మండల కార్యదర్శి జోషి మాట్లాడుతూ పది నెలలుగా మధ్యాహ్నం భోజన కార్మికుల బిల్లులు రాక అప్పులు చేసి ఎన్నో కష్టాలకు ఓర్చి బడి పిల్లలకు భోజనం వడ్డిస్తూ ఉన్నారు. కాని బిల్లులు మాత్రం రాలేదు. ఇప్పటికే ఉన్న ఆస్తులు పుస్తెలతాలు కూడా కుదువబెట్టి వడ్డీలకు తెచ్చి స్కూళ్లలో పిల్లలకు వండి పెడుతున్నారు.10 నెలలు బిల్లులు రాక వండలేకపోతున్నామని అంటున్నారు. తెలంగాణ ధనిక రాష్ట్రంలో ఇలాంటి పరిస్థితి ఉన్నది. అలాగే మెను ఛార్జీలు గతంలో ఉన్న విధంగానే ఉన్నవి ఇవాళ నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయని,ఈ పెరిగిన ధరలకనుగుణంగా మెను ఛార్జీలు కూడా పెంచాలని అన్నారు లేకుంటే సిఐటియు ఆధ్వర్యంలో పోరాటం తీవ్రతరం చేస్తామన్నారు. కార్యక్రమంలో వీరప్ప, కృష్ణయ్య, సానులక్ష్మి, పద్మమ్మ,లాల్‌బి విజయలక్ష్మి కాశమ్మ, మైబుబి పాల్గొన్నారు.

మహిళలు మౌనం వీడండి నిర్భయంగా తమపై జరిగే వేధింపులను పోలీస్ షీ టీమ్స్‌కు తెలియజేయండి

● గద్వాల జిల్లా ఎస్పీ కె. సృజన

గద్వాల ప్రతినిధి, సెప్టెంబరు 4 ప్రభాతవార్త : మహిళలు, యువతులు వేధింపులకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న మౌనం వీడి నిర్భయంగా పోలీస్ షీ టీమ్స్‌కు తెలియజే యాలని జిల్లా ఎస్పీ కె. సృజన తెలిపారు. గద్వాల డీఎస్పీ వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో నడిచే షీటీమ్స్ పనితీరును గత నెలకు సంబంధించిన వివరాలను ఒక ప్రకటన ద్వారా ఎస్పీ తెలిపారు. గతనెల రోజులకు సంబంధించి 6 ఫిర్యాదులు అందగా అదుపులోకి తీసుకున్న ముగ్గురు ఆకతాయిలకు జోగులాంబ గద్వాల షీటీమ్స్, తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వ హించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆడవారికి ఎదురయ్యే భౌతిక పరమైన దాడులు, లైంగిక వేధింపులు, ప్రయాణ సమయాల్లో వేధింపులు వంటి ఇబ్బందుల నుంచి రక్షించేందుకు జోగులాంబ గద్వాల పోలీసులు ఇరవైనాలుగు గంటలుఅందుబాటులో ఉంటున్నారని పేర్కొన్నారు. పురుషులు,సాటి ఆడవారిపట్ల బాధ్యతగా, మర్యాదగా నడుచుకోవాలని వారికి అండగా నిలవాలని పలు రకాల అవసరా లతో ఇంటినుంచి బయ టకు వచ్చేస్త్రీలకు ఎలాంటి ఇబ్బందులు కలిగించ కూడదన్నారు.స్త్రీలను గౌరవించడం తమ వ్యక్తిత్వంలో భాగం కావాలని ఆడవారిని ఇబ్బందులు పెట్టే వారిని ఉపేక్షించేది లేదని, అటువంటి వారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

కాంగ్రెస్ నేతలను కలిసిన కొండ ప్రశాంత్‌రెడ్డి

దేవరకద్ర, సెప్టెంబరు 04 ప్రభాతవార్త : హైదరాబాద్‌లో సోమవారం కాంగ్రెస్ నేతలతో దేవరకద్రకు చెందిన టిపిసిసి కార్యదర్శి కొండ ప్రశాంత్‌రెడ్డి కలిశారు. సిడబ్ల్యుసి సమావేశాలను హైదరాబాద్‌లో నిర్వహించడంపై కాంగ్రెస్‌నేతలైన టిపిసిసిఅధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, సీనియర్ నాయకులు సంపత్‌కుమార్, జగ్గారెడ్డిలతో పాటు ప్రశాంతరెడ్డి కలసి మీడియా సమావేశంలో పాల్గొన్నారు.ఈనెల16,17 తేదీలలో సిడబ్ల్యుసి సమావేశాలనుహైదరాబాద్‌లో నిర్వహిస్తున్నందున ప్రశాంత్‌రెడ్డి వారిని కలిశారు.

దళితబంధు ఎంపికలో పారదర్శకత పాటించాలి

గ్రామసభ ద్వారా అర్హులైన వారిని ఎంపిక చేయాలి

నారాయణపేట ప్రతినిధి, సెప్టెంబరు04 ప్రభాతవార్త: దళితబంధు పథకం లబ్దిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలని, నిజమైన అర్హులకే పథకం అమలు చేయాలని కోరుతూ నారాయణపేట జిల్లా కలెక్టర్‌కు సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఐఎంఎల్ ప్రజాపంథా జిల్లా నాయకులు బోయిన్‌పల్లి రాము మాట్లాడుతూ గ్రామాల్లో దళితబంధు పథకానికి నిజమైన దళిత పేదలను ఎంపిక చేయడం లేదన్నారు. ఎమ్మెల్యే అనుచరులను ఆర్థికంగా ఉన్న వ